వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
శనివారం, ఫిబ్రవరి 14, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఆ నమ్మకంతోనే బతుకుతున్నా: డీకే శివకుమార్



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడూ నమ్మకంతోనే జీవిస్తున్నానని, కష్టపడి పనిచేస్తే ఫలితం తప్పకుండా వస్తుందని అన్నారు. "శ్రమ ఎక్కడ ఉంటుందో, అక్కడ ప్రతిఫలం ఉంటుంది. భక్తి ఎక్కడ ఉంటుందో, అక్కడ భగవంతుడు ఉంటాడు," అని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో, ఆ తర్వాత టిప్టూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ విధంగా స్పందించారు. ఢిల్లీ పర్యటన తర్వాత మీలో విశ్వాసం పెరిగిందా అని ప్రశ్నించగా, పై వ్యాఖ్యలనే పునరుద్ఘాటించారు. అధికార మార్పిడిపై చర్చించేందుకు ఫిబ్రవరి 17న మిమ్మల్ని, సీఎం సిద్ధరామయ్యను హైకమాండ్ ఢిల్లీకి పిలిచిందనే వార్తలపై స్పందిస్తూ.. "ఆ విషయం నాకు తెలియదు. కాలమే సమాధానం చెబుతుంది," అని అన్నారు.

# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు..

## 74 మునిసిపాలిటీలు, 4 కార్పొరేషన్లలో ఘన విజయం



**24 మునిసిపాలిటీల్లో హంగ్..**
**మిత్రపక్షాలతో అధికారం సాధించే చాన్స్**

**కేవలం 17 మునిసిపాలిటీలకే పరిమితమైన బీఆర్ఎస్**

**ఒక్క మునిసిపాలిటీలోనూ మెజారిటీ సాధించలేని బీజేపీ**

**ఉత్తరం నుంచి దక్షిణం దాకా 'హస్తం' హవా**

**నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెంలో హంగ్ రాజకీయాలు**

**పక్కా వ్యూహం, అధికార ప్రయోజనం కాంగ్రెస్‌కు కలిసొచ్చిన అంశాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 13: పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయ పరంపరను కొనసాగిస్తూ మునిసిపల్ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీతో 74 మునిసిపాలిటీలను, నాలుగు కార్పొరేషన్లను కైవసం చేసుకుని పట్టణ రాజకీయాల్లో తన పట్టు మరోసారి నిరూపించుకుంది. మొత్తం 116 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగగా దాదాపు 63 శాతం స్థానాలను కాంగ్రెస్ దక్కించుకోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్లలో నాలుగింటిని స్పష్టమైన మెజారిటీతో గెలుచుకున్న అధికార పార్టీ, మిగతా కార్పొరేషన్లలోనూ మిత్రపక్షాలు, స్వతంత్రుల మద్దతుతో పాలకవర్గాల ఏర్పాటుకు వ్యూహాలు రచిస్తోంది.

**హంగ్ మునిసిపాలిటీలపై దృష్టి**

సుమారు 24 మునిసిపాలిటీల్లో ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాకపోవడంతో హంగ్ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఎంఐఎం, స్వతంత్రులు, ఎక్స్ అఫీషియో ఓట్ల మద్దతుతో వీటిలోనూ అధికారం సాధించేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది.

**బీఆర్ఎస్ రెండో స్థానం**

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కేవలం 17 మునిసిపాలిటీల్లో మాత్రమే మెజారిటీ సాధించగలిగింది. కొన్ని అర్బన్ ప్రాంతాల్లో ప్రభావం చూపినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ దూకుడును అడ్డుకోలేకపోయింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మాత్రం గజ్వేల్, సిరిసిల్ల వంటి కీలక మునిసిపాలిటీల్లో మెజారిటీ సాధించడం గులాబీ పార్టీకి ఊరటనిచ్చింది. బీజేపీ కార్పొరేషన్లలో కరీంనగర్, నిజామాబాద్‌లో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మునిసిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ ఎక్కడా సాధించలేకపోయింది. దీంతో

(మిగతా 2వ పేజీలో)



## ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సఫలమైందన్న కేటీఆర్

**అధికార పార్టీకి 80-90% స్థానాలు రావాల్సిందేనని వ్యాఖ్య**

**స్థానిక ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ కౌంటర్**

**ఉప ఎన్నికలకు రావాలంటూ సీఎంకు సవాల్**

**స్థానిక ఎన్నికల ఫలితాలపై రేవంత్ వ్యాఖ్యలపై ఎద్దేవా**

**బీఆర్ఎస్ అభ్యర్థులు అధైర్యపడొద్దన్న పిలుపు**

**కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ప్రకటించిన గులాబీ పార్టీ**

హైదరాబాద్, ఫిబ్రవరి 13: స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ కనీసం 80 నుంచి 90 శాతం స్థానాలు గెలవకపోతే దాన్ని గెలుపుగా ఎలా చెప్పగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత ఫలితాలను అధికార పార్టీ అతిశయోక్తిగా ప్రదర్శిస్తోందని విమర్శించారు. గతంలో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో మొత్తం 130 మేయర్లు, చైర్‌పర్సన్ పదవుల్లో 122 స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈసారి కూడా ప్రధాన ప్రతిపక్షంగా తమ పార్టీ సఫలమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం కొనసాగుతున్న సమయంలో జరిగే స్థానిక ఎన్నికల్లో ఫలితాలు సాధారణంగా అధికార పార్టీకే అనుకూలంగా ఉంటాయని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంపై అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్ సర్కార్‌కు ప్రియాంక కితాబు

**మున్సిపల్ విజయకేతనంపై ఢిల్లీలో ప్రశంసలు**

**తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు అద్భుతమన్న ప్రియాంకా గాంధీ.**

**ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడంపై సీఎం రేవంత్‌కు ప్రత్యేక అభినందనలు.**

**బీఆర్ఎస్, బీజేపీల పరిస్థితి మరియు పార్టీ సాధించిన చైర్మన్ పీఠాలపై ఆరా తీసిన ప్రియాంక.**

**ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఫలితాలే నిరూపించాయన్న సీఎం రేవంత్.**

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాపాలన అద్భుతమంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంకా గాంధీ కొనియాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు బాగుందని కితాబిచ్చారు. మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడంపై సీఎం రేవంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి మూడో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రియాంకతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఎన్నికలు, పొత్తుల గురించి ప్రియాంక ఆరా తీశారు. ఎన్ని మునిసిపాలిటీలున్నాయి? ఎన్నిచోట్ల విజయం సాధించాం.. ఎన్ని చైర్మన్ పీఠాలను కైవసం చేసుకున్నాం? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా.. బీజేపీ పరిస్థితి ఏమిటి.. బీఆర్ఎసకు ఎన్ని సీట్లు వచ్చాయి? అనే అంశాలపై ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, దానికి మునిసిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని రేవంత్ వివరించారు. అత్యధిక స్థానాల్లో పార్టీ విజయం సాధించడంపై రేవంత్‌ను ప్రియాంక అభినందించారు.



## కరీంనగర్ స్ఫూర్తితో భాగ్యనగరంపై కన్నేసిన కమలం: బండి సంజయ్

**2026 మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌పై ని తొలిసారి కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించినట్లు వెల్లడి**

**హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను సైతం బీజేపీ కైవసం చేసుకుంటుందని సంజయ్ ధీమా**

**ఒవైసీ సంతోషం కోసమే రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని ముక్కలు చేశారని కేంద్ర మంత్రి ఆరోపణ**

## ప్రజా తీర్పుతో కాంగ్రెస్ జైత్రయాత్ర సంక్షేమ పాలనకు పట్టాభిషేకం: మహేశ్‌కుమార్‌గౌడ్

**116 మున్సిపాలిటీల్లో 66 కైవసం చేసుకుని, 1500కు పైగా వార్డుల్లో గెలిచి కాంగ్రెస్ ప్రభంజనం.**

**రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు వేసిన తిరుగులేని ఆమోద ముద్ర**






## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా : రాంచందర్‌రావు

గతంతో పోలిస్తే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గణనీయంగా మెరుగుపడిందని వెల్లడి.

2 కార్పొరేషన్లు, 5 మున్సిపాలిటీలు బీజేపీ కైవసం చేసుకోబోతున్నాయని ధీమా.

బీజేపీని ఓడించేందుకు ఎంఐఎం ఇతర పార్టీలతో కుమ్మక్కైందని ఆరోపణ.

హంగ్ ఏర్పడిన చోట ఏ పార్టీకి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం

# బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ ప్రభంజనం

**రెండు దశాబ్దాల తర్వాత అధికార పీఠంపై తారిఖ్ రహ్మాన్**

**300 స్థానాలకు గాను 209 సీట్లు గెలుచుకుని మూడింట రెండొంతుల మెజారిటీ సాధించిన బీఎన్‌పీ.**

**20 ఏళ్ల విరామం తర్వాత దేశ పగ్గాలు చేపట్టనున్న తారిఖ్ రహ్మాన్; ఆదివారం ప్రమాణ స్వీకారం.**

**ఫలితాలు వెలువడగానే రహ్మాన్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు; కృతజ్ఞతలు తెలిపిన బీఎన్‌పీ**

**ఎన్నికలతో పాటు నిర్వహించిన రెఫరెండంలో 'జులై చార్టర్' సంస్కరణలకు ప్రజల జై**



బంగ్లాదేశ్ సాధారణ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) దుమ్మురేపింది. శుక్రవారం వెల్లడైన ఫలితాల్లో ఏకంగా మూడింట రెండొంతులకు పైగా మెజారిటీతో ఘనవిజయం సాధించింది. మొత్తం 300 స్థానాలకు గాను 297 చోట్ల ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. వాటిలో బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది! కరడుగట్టిన భారత వ్యతిరేకిగా, పాక్ తాబేదారుగా ముద్రపడ్డ జమాతే ఇస్లామీ పార్టీ 68 సీట్లకు పరిమితమైంది. దానితో జట్టుకట్టిన 10 ఇతర పార్టీలు దాదాపుగా మట్టికరిచాయి. 2024 ఆందోళనల అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో పుట్టుకొచ్చిన జమాతే సంకీర్ణ భాగస్వామి నేషనల్ సిటిజన్ పార్టీ కేవలం 6 స్థానాల్లో నెగ్గగా 7 చోట్ల స్వతంత్రులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షమైన షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించడం తెలిసిందే. రెండు పార్లమెంటు స్థానాల్లో ఫలితాల వెల్లడిపై హైకోర్టు నిషేధం విధించగా అభ్యర్థి మృతి కారణంగా ఒక స్థానంలో ఎన్నిక వాయిదా పడింది. ఓట్ల లెక్కింపులో భారీ అక్రమాలు జరిగినట్టు జమాతే ఆరోపించింది. ఫలితాలను బీఎన్‌పీకి

(మిగతా 2వ పేజీలో)



## చారిత్రక 'సేవాతీర్థ్'లోకి పీఎంవో

**సరికొత్త చిరునామా నుంచి నవ భారత్ పాలన**

**95 ఏళ్ల నాటి సౌత్ బ్లాక్ నుండి సరికొత్త చిరునామా 'సేవాతీర్థ్'లోకి మారిన ప్రధానమంత్రి కార్యాలయం.**

**నూతన కార్యాలయం నుంచి 'పీఎం రాహత్', 'లఖ్‌పతి దీదీ' పథకం విస్తరణ ఫైల్లపై మోదీ సంతకాలు**

# చారిత్రక 'సేవాతీర్థ్'లోకి పీఎంవో సరికొత్త చిరునామా నుంచి నవ భారత్ పాలన

**95 ఏళ్ల నాటి సౌత్ బ్లాక్ నుండి సరికొత్త చిరునామా 'సేవాతీర్థ్'లోకి మారిన ప్రధానమంత్రి కార్యాలయం.**

**నూతన కార్యాలయం నుంచి 'పీఎం రాహత్', 'లఖ్‌పతి దీదీ' పథకం విస్తరణ ఫైళ్లపై మోదీ సంతకాలు.**

**కీలక మంత్రిత్వ శాఖల కోసం కర్తవ్య భవన్-1, 2 ప్రారంభం; పాత సౌత్, నార్త్ బ్లాక్ భవనాలు ఇకపై జాతీయ మ్యూజియాలుగా రూపాంతరం**



న్యూఢిల్లీ: దేశ రాజధాని చరిత్రలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. దాదాపు 95 ఏళ్లపాటు ఒకే భవనంలో కొనసాగిన ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) తొలిసారి కొత్త చిరునామా పొందింది. కొత్త భవనం 'సేవాతీర్థ్'లోకి శుక్రవారం లాంఛనంగా మారింది. ఆధునిక రాజధాని నగరంగా న్యూఢిల్లీ ఏర్పడిన రోజే ఈ అపూర్వ ఘటన చోటుచేసుకోవడం విశేషం. పీఎం రాహత్, లఖ్‌పతి దీదీలు, రైతులు, స్టార్టప్‌లకు సంబంధించిన ఫైళ్లపై సంతకం చేయడం ద్వారా ప్రధాని మోదీ శుక్రవారం కొత్త కార్యాలయం నుంచి పాలనను ప్రారంభించారు. ఇప్పటివరకు ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచి పీఎంవో విధులు నిర్వహించింది. 95 ఏళ్ల క్రితం, 1931 ఫిబ్రవరి 13వ తేదీన న్యూఢిల్లీ నగరం అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. పాలనా అవసరాల కోసం అప్పుడు నిర్మించిన సౌత్ బ్లాక్, నార్త్ బ్లాక్‌ల్లోనే పీఎంవో, ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు పనిచేయడం మొదలుపెట్టాయి. 1947లో దేశ స్వాతంత్ర్యం సిద్ధించింది. ఆ తర్వాత మూడేళ్లకు, 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. అరుదైన ఈ ఘట్టాలకు మౌన చారిత్రక సాక్షిగా నిలిచిన రైసినా హిల్స్ కాంప్లెక్స్ పక్కనే 'సేవాతీర్థ్'ను నెలకొల్పారు. పీఎంవో, జాతీయ భద్రతా మండలి సచివాలయం, క్యాబినెట్ సచివాలయం ఇప్పటివరకు వేర్వేరుగా కొనసాగాయి. వాటిని ఇప్పుడు ఒకే గొడుగు కిందకు తెచ్చారు. సెంట్రల్ విస్టా పథకంలో భాగంగా ఈ మూడు విభాగాలూ ఇకపై ఒకే భవన సముదాయంలో పని చేయనున్నాయి. కొత్త భవన ప్రారంభోత్సవానికి గుర్తుగా రూ.వంద నాణేన్ని ప్రధాని ఆవిష్కరించారు. "'ఇండియా ఫస్ట్' లక్ష్యంగా మరింత గౌరవ, వినమ్రతలతో దేశ ప్రజలకు కొత్త కార్యాలయం నుంచి సేవలు అందిస్తాం. కర్తవ్య నిర్వహణ, సేనా తత్పరత, సంకల్పాలకు ఉజ్వల ప్రతీకగా 'సేవాతీర్థ్'గా ఉంటుంది" అన్నారు. పలు కీలక మంత్రిత్వ శాఖల కోసం కొత్తగా నిర్మించిన కర్తవ్య భవన్-1,2 కార్యాలయాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. రైసినా హిల్స్ కాంప్లెక్స్‌కు సమీపంలోనే వీటినీ ఏర్పాటుచేశారు. న్యాయ, రక్షణ, ఆర్థిక, ఆరోగ్య, వ్యవసాయం తదితర శాఖలు ఇకపై ఇక్కడినుంచి పని చేయనున్నాయి. కీలక మంత్రిత్వ శాఖలు ఇప్పటివరకు సౌత్, నార్త్ బ్లాకుల్లో విధులు నిర్వహించాయి. నార్త్ బ్లాక్‌లో హోంశాఖ, ఆర్థిక శాఖ కార్యాలయాలు ఉంటే; సౌత్ బ్లాక్‌లో పీఎంవోతో పాటు రక్షణ శాఖ కార్యాలయాలు ఉండేవి. కాగా, 'సేవాతీర్థ్'లో పాలనను ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేయడం ద్వారా ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. నారీ శక్తిలో భాగంగా.. లఖ్‌పతి దీదీల సంఖ్యను రెట్టింపు చేస్తూ, ఆరు కోట్ల మందిని లక్షాధికారులను చేసే ఫైల్‌పై ప్రధాని సంతకం చేశారు. అలాగే, వ్యవసాయ మౌలిక వసతుల నిధి పరిధిని రూ.లక్ష కోట్ల నుంచి రూ.2లక్షల కోట్లకు విస్తరించారు. కాగా, పీఎంవో సహా కీలక శాఖల కార్యాలయాల తరలింపుతో ఖాళీ అయిన సౌత్, నార్త్ బ్లాక్ భవనాలను జాతీయ మ్యూజియం కోసం కేటాయించనున్నారు. ప్రధాని తన నూతన కార్యాలయంలో 'పీఎం రాహత్' పథకాన్ని ఆమోదిస్తూ తొలి సంతకం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకూ నగదు రహిత చికిత్స ఈ పథకంతో అందుబాటులోకి రానుంది. ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. ప్రమాదం జరిగిన నాటి నుంచి 7 రోజుల్లోగా ఈ సేవలను పొందవచ్చు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా : రాంచందర్‌రావు

**గతంతో పోలిస్తే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ గణనీయంగా మెరుగుపడిందని వెల్లడి.**

**2 కార్పొరేషన్లు, 5 మున్సిపాలిటీలు బీజేపీ కైవసం చేసుకోబోతున్నాయని ధీమా.**

**బీజేపీని ఓడించేందుకు ఎంఐఎం ఇతర పార్టీలతో కుమ్మక్కైందని ఆరోపణ.**

**హంగ్ ఏర్పడిన చోట ఏ పార్టీకి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం**



మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ బలపడిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించిందని చెప్పారు. రెండు కార్పొరేషన్లు, ఐదు మునిసిపాలిటీలు మావే. ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000, నా భార్య గెలుపు.. పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరా, సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు, యూట్యూబ్ ఛానల్ కోసం ఆస్తులమ్మి.. వ్యూస్ రాలేదనే కోపంలో.., తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచిన జనసేన.., కొడంగల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.. ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ హవా, మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదు.. జగన్ అండ్ కోపై లోకేశ్ ధ్, గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.. ఇప్పుడలా కాదు: ఇషాన, టీ20 ప్రపంచ కప్ 2026: జింబాబ్వే చేతిలో ఆస్ట్రేలియా చిత్తు, చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సి, 'ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ?', జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబా, ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000, నా భార్య గెలుపు.. పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరా, సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు, యూట్యూబ్ ఛానల్ కోసం ఆస్తులమ్మి.. వ్యూస్ రాలేదనే కోపంలో.., తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచిన జనసేన.., కొడంగల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.. ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ హవా, మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదు.. జగన్ అండ్ కోపై లోకేశ్ ధ్, గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.. ఇప్పుడలా కాదు: ఇషాన, టీ20 ప్రపంచ కప్ 2026: జింబాబ్వే చేతిలో ఆస్ట్రేలియా చిత్తు, చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సి, 'ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ?', జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబా. మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ బలపడిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించిందని చెప్పారు. మజ్లిస్ కారణంగానే పలు మునిసిపాలిటీల్లో కాంగ్రెస్, బీఆర్ఎసలు విజయం సాధించాయన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. "అర్బన్ నక్సలైట్లు, కమ్యూనిస్టులు, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించే ప్రయత్నం చేశాయి. బీజేపీ గెలుపును అడ్డుకోవడమే లక్ష్యంగా.. రెండో స్థానంలో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఏది ఉంటే ఆ పార్టీకి ఓటు వేయాలని అసదుద్దీన్ ఒవైసీ ముస్లింలకు పిలుపునిచ్చారు. మజ్లిస్ మద్దతు లేకుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలవలేవు. మేం చాలా చోట్ల స్వల్ప తేడాతో ఓడిపోయాం. 250కు పైగా వార్డుల్లో బీజేపీ విజయం సాధించి 6 మునిసిపాలిటీల్లో ఏకైక అతి పెద్ద పార్టీగా అవతరించింది. తొలిసారిగా నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. వేములవాడ, రాయికల్, నారాయణపేట్, ఆదిలాబాద్, మెట్‌పల్లి బీజేపీ ఖాతాలో చేరబోతున్నాయి. త్రిముఖ పోటీ వల్ల కొన్ని ప్రాంతాల్లో బీజేపీకి కొంత నష్టం జరిగింది. గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా ఈసారి మా పార్టీ ఖాతా తెరిచింది. ఇది కాంగ్రెస్ చెప్పుకునేంత గొప్ప విజయమేం కాదు. సాధించిన విజయాలు కూడా అధికార దుర్వినియోగం, పోలీసుల దౌర్జన్యాలతోనే. హంగ్ వచ్చిన చోట ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వబోం" అని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ ప్రభంజనం

అనుకూలంగా మార్చేందుకు వాటి వెల్లడిని ఈసీ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేసిందని మండిపడింది. ఎన్నికల్లో ఘనవిజయం నేపథ్యంలో బీఎన్‌పీ చైర్మన్ తారిఖ్ రహ్మాన్ (60) తొలిసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన ఆదివారం ప్రమాణస్వీకారం చేసే అవకాశముంది. బీఎన్‌పీ ఏకంగా 20 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం అధికార పగ్గాలు చేపట్టనుండటం విశేషం. ఎన్నికల విజయంపై రహ్మాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఫలితాలపై స్పందించిన తొలి దేశాధినేత ఆయనే కావడం విశేషం. ఇందుకు మోదీకి బీఎన్‌పీ కృతజ్ఞతలు తెలిపింది. బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రహ్మాన్, మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడైన రహ్మాన్ 19 ఏళ్ల ప్రవాసం నుంచి ఇటీవలే బంగ్లాకు తిరిగి రావడం విశేషం. షేక్ హసీనా సర్కారును కుప్పకూల్చిన దేశవ్యాప్త ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ఏడాదిన్నరకు పైగా కొనసాగుతున్న కల్లోలం బీఎన్‌పీ విజయంతో సద్దుమణిగి రాజకీయ స్థిరత్వం నెలకొంటుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. దేశవ్యాప్తంగా గురువారం జరిగిన ఎన్నికల్లో 59.44 శాతం పోలింగ్ నమోదైంది. బంగ్లాలో ఇవి 13వ సాధారణ ఎన్నికలు. విద్యార్థుల ముసుగులో 2024 ఆగస్టులో పెచ్చరిల్లిన ఆందోళనలు హసీనా 15 ఏళ్ల పాలనకు తెరదించడం, ఆమె ఉన్నపళంగా దేశం వీడి భారత్‌లో ఆశ్రయం పొందుతుండటం తెలిసిందే. నాటినుంచీ ఒకరకంగా బంగ్లాలో రాజకీయ శూన్యమే నెలకొంది. దేశ పాలన వ్యవహారాలను ఏడాదిన్నరకు పైగా నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనుస్ సారథ్యంలోని మధ్యంతర ప్రభుత్వమే చూస్తూ వస్తోంది. అయితే దేశంలో అస్థిరతకు చెక్ పెట్టడంలో, ముఖ్యంగా హిందువులు తదితర మైనారిటీలపై దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న దాడులను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమైందన్న చెడ్డపేరు మూటగట్టుకుంది. బంగ్లాదేశ్‌లో భారీ ప్రజాస్వామిక సంస్కరణలకు ప్రజలు జైకొట్టారు. ఇందుకోసం సాధారణ ఎన్నికలతో పాటుగా నిర్వహించిన రెఫరెండానికి అనుకూలంగా తీర్పిచ్చారు. రెఫరెండంలో భాగంగా ప్రతిపాదించిన సంస్కరణల ప్యాకేజీకి మద్దతు పలికారు. రెఫరెండానికి అనుకూలంగా ఏకంగా 60.26 శాతం ఓట్లు పడ్డట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. 4.81 కోట్ల మంది 'అవును'అని ఓటేయగా 2.26 కోట్ల మంది 'కాదు'బటన్ నొక్కినట్టు తెలిపింది. హసీనా పదవీచ్యుతి అనంతరం తాత్కాలికంగా పాలన పగ్గాలు చేపట్టిన యూనుస్ గతేడాది ఈ సంస్కరణలను ప్రతిపాదించారు. బంగ్లా పార్లమెంటు ఎన్నికల్లో ఏడుగురు మహిళా అభ్యర్థులు విజయం సాధించారు. వారిలో ఆరుగురు అధికార పగ్గాలు చేపట్టబోతున్న బీఎన్‌పీ నుంచే నెగ్గారు. మరొకరు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. బీఎన్‌పీ ఈసారి మొత్తం 10 మంది మహిళలకు టికెట్లిచ్చింది. బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో ముగ్గురు హిందూ అభ్యర్థులు గెలుపొందడం విశేషం! పైగా వారంతా బీఎన్‌పీ టికెట్‌పై పోటీ చేసినవారే! సీనియర్ నాయకుడు జ్ఞానేశ్వర్ చంద్ర రాయ్ ఢాకా3 నియోజకవర్గం నుంచి ఏకంగా 99,163 ఓట్లు సాధించి జమాతే ఇస్లామీ అభ్యర్థి మహ్మద్ షహీనుర్ ఇస్లాంపై విజయఢంకా మోగించారు. బీఎన్‌పీ ఉపాధ్యక్షుడు నితాయ్ రాయ్ చౌధురి మగురా2 నుంచి, దీపేన్ దివాన్ రంగమతి నుంచి గెలుపొందారు. జమాతే తరఫున ఏకైక హిందూ అభ్యర్థి కృష్ణ నంది ఓటమి చవిచూశారు. బంగ్లాలో దశాబ్దాల విరామం తర్వాత ప్రధాన పార్టీలకు మహిళా సారథులు లేకుండా జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. గత 30 ఏళ్లకు పైగా షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్, బేగం ఖలీదా జియా సారథ్యంలోని బీఎన్‌పీ ప్రధాన పార్టీలుగా తలపడుతూ వస్తున్నాయి. జియా అనారోగ్యంతో గత డిసెంబర్‌లో కన్నుమూయడం తెలిసిందే.

# ప్రజా తీర్పుతో కాంగ్రెస్ జైత్రయాత్ర: సంక్షేమ పాలనకు పట్టాభిషేకం: మహేశ్ కుమార్‌గౌడ్

హైదరాబాద్: మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘనవిజయం అందజేసి ప్రజా పాలనకు బ్రహ్మరథం పట్టారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఘనవిజయం అందజేసి ప్రజా పాలనకు బ్రహ్మరథం పట్టారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పారదర్శక పాలన అందిస్తోందని, ఈ నేపథ్యంలోనే ప్రజలు విశ్వాసంతో కాంగ్రెసకు ఓటు వేశారని చెప్పారు. వరుస విజయాలతో పార్టీపై రాష్ట్రాభివృద్ధి బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000, నా భార్య గెలుపు.. పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరా, సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు, యూట్యూబ్ ఛానల్ కోసం ఆస్తులమ్మి.. వ్యూస్ రాలేదనే కోపంలో.., తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచిన జనసేన.., కొడంగల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.. ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ హవా, మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదు.. జగన్ అండ్ కోపై లోకేశ్ ధ్, గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.. ఇప్పుడలా కాదు: ఇషాన, టీ20 ప్రపంచ కప్ 2026: జింబాబ్వే చేతిలో ఆస్ట్రేలియా చిత్తు, చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సి, 'ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ?', జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబా, ఎన్నికలకు ముందు బొనాంజా.. ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000, నా భార్య గెలుపు.. పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరా, సాగరమాల ద్వారా మత్స్యకారులకు న్యాయం: మంత్రి అచ్చెన్నాయుడు, యూట్యూబ్ ఛానల్ కోసం ఆస్తులమ్మి.. వ్యూస్ రాలేదనే కోపంలో.., తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచిన జనసేన.., కొడంగల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు.. ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ హవా, మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదు.. జగన్ అండ్ కోపై లోకేశ్ ధ్, గతంలో జోక్స్‌తోనే కాలక్షేపం చేసేవాడిని.. ఇప్పుడలా కాదు: ఇషాన, టీ20 ప్రపంచ కప్ 2026: జింబాబ్వే చేతిలో ఆస్ట్రేలియా చిత్తు, చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సి, 'ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా.. మా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ?', జగన్ హయాంలో అసెంబ్లీని బూతుల అడ్డాగా మార్చారు.. సీఎం చంద్రబా. మునిసిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు..

పట్టణ ఓటర్లు ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఓటింగ్ మక్కువ చూపినట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. మహబూబ్‌నగర్, మంచిర్యాల, నల్లగొండ, రామగుండం కార్పొరేషన్లను కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీతో దక్కించుకోగా నిజామాబాద్, కరీంనగర్, కొత్తగూడెంలో హంగ్ పరిస్థితులు ఏర్పడ్డాయి. నిజామాబాద్‌లో ఎంఐఎం మద్దతుతో, కొత్తగూడెంలో సీపీఐతో కలిసి పాలకవర్గం ఏర్పాటు చేసే దిశగా చర్చలు సాగుతున్నాయి.

### ఉత్తరం నుంచి దక్షిణం దాకా హవా

ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ దాకా కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. ఆదిలాబాద్ నుంచి వరంగల్ వరకు ఉత్తర జిల్లాల్లో గట్టి పట్టు సాధించిన పార్టీ, దక్షిణ జిల్లాల్లోనూ నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఏకపక్ష విజయాలు నమోదు చేసింది.

### పక్కా వ్యూహం ఫలితం

పార్టీ గుర్తులతో జరిగిన ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పక్కా వ్యూహంతో ముందుకు సాగారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులను ఇన్‌చార్జులుగా నియమించడం, అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు, రెబల్ అభ్యర్థులను తగ్గించడం వంటి చర్యలు పార్టీకి అనుకూలంగా మారాయి. అధికార పార్టీ కావడం, పట్టణాభివృద్ధి అధికారంతోనే సాధ్యమన్న ప్రచారం, ప్రతిపక్ష ఓట్లు చీలిక కూడా కాంగ్రెస్ విజయానికి కీలక కారణాలుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సఫలమైందన్న కేటీఆర్

కేటీఆర్ సవాల్ విసిరారు. ఆ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలిస్తేనే నిజమైన ప్రజాభిప్రాయం అని భావించవచ్చని అన్నారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అంటూ సీఎం మాట్లాడుతున్నారని, అలాంటి నాయకులు రాజకీయాల్లో ఎన్నో వచ్చి వెళ్లిపోయారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజా చైతన్యాన్ని తక్కువ అంచనా వేసే నేతలు చివరికి గాలిలో కలిసిపోతారని హెచ్చరించారు. మునిసిపల్ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులు నిరుత్సాహపడవద్దని, ప్రజలు తమ పార్టీకి అండగా నిలిచారని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ఓటు వేసిన ప్రతి ఓటరికి ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో సీపీఐకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. మరోవైపు మునిసిపల్ ఎన్నికల తీర్పు కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి సంకేతమని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు కూడా స్పందిస్తూ, ప్రభుత్వ యంత్రాంగం, డబ్బు రాజకీయాల మధ్య బీఆర్ఎస్ శ్రేణులు గట్టి పోరాటం చేసి గణనీయమైన విజయాలు సాధించాయని తెలిపారు.

# కరీంనగర్ స్ఫూర్తితో భాగ్యనగరంపై కన్నేసిన కమలం: బండి సంజయ్

**2026 మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్‌పై తొలిసారి కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించినట్లు వెల్లడి.**

**హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను సైతం బీజేపీ కైవసం చేసుకుంటుందని సంజయ్ ధీమా.**

**ఒవైసీ సంతోషం కోసమే రేవంత్ రెడ్డి జీహెచ్‌ఎంసీని ముక్కలు చేశారని కేంద్ర మంత్రి ఆరోపణ.**

కరీంనగర్ : కరీంనగర్ ప్రజలు ఇచ్చిన తీర్పు స్ఫూర్తితో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్‌తోపాటు సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లపై కమలం జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మునిసిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై కరీంనగర్‌లో తమ గెలుపును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు చేశాయన్నారు. ఓటుకు రూ.7వేల చొప్పున ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థులను ప్రలోభపెట్టేందుకు అనేక కుట్రలు చేసినా వారి పాచిక పారలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన బడే భాయ్ ఒవైసీ బ్రదర్స్‌ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించామని తెలిపారు. ఒవైసీ కళ్లలో ఆనందం కోసం రేవంత్‌రెడ్డి జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్కను ఒవైసీకి రాసిచ్చారని ఆరోపించారు. కరీంనగర్‌ను ఐదేళ్లలో ఎలా అభివృద్ధి చేస్తామో చేసి చూపిస్తామన్నారు. కరీంనగర్ అభివృద్ధికి మోదీ సర్కారు రూ.1,500కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎసలు నయా పైసా ఇవ్వలేదని గమనించిన ప్రజలు తమను ఆశీర్వదించారని చెప్పారు. కరీంనగర్‌లో 30 సీట్లు గెలిచామని, కొన్ని కారణాలతో ముగ్గురికి సీట్లు ఇవ్వలేకపోయినా, కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారని పేర్కొన్నారు. మరో ముగ్గురు స్వతంత్రులు తమ వైపు వస్తున్నారని తెలిపారు. ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నామని మాజీ మేయర్ సునీల్‌రావుకు ఫోన్ చేసి చెబుతున్నారని సంజయ్ వెల్లడించారు.

# హైదరాబాద్‌లో అక్రమ సరోగసీ రాకెట్... లేడీ డాక్టర్‌ను అరెస్ట్ చేసిన ఈడీ

**అక్రమ సరోగసీ కేసులో డాక్టర్ నమ్రతను అరెస్ట్ చేసిన ఈడీ**

**సంతానం లేని దంపతులకు శిశువులను అక్రమంగా అమ్మకాలు**

**మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు**

**గతంలోనూ పలు కేసుల్లో అరెస్టయిన డాక్టర్ నమ్రత**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై డాక్టర్ అడుతూరు నమ్రత అలియాస్ పచ్చిపల్లి నమ్రతను శుక్రవారం అరెస్ట్ చేసింది. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా, ఫిబ్రవరి 26 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత ఈ అక్రమ దందా నడిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించేవారు. అయితే, పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ రాకెట్‌పై గతంలోనే హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అభియోగాలపై పలు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ కేసుల్లో 2025 నవంబర్‌లో బెయిల్‌పై విడుదలైన ఆమె, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ విచారణకు సహకరించకపోవడంతో తాజాగా పీఎంఎల్‌ఏ చట్టం కింద అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించింది. దంపతులనే అసలు తల్లిదండ్రులుగా చూపిస్తూ నకిలీ జనన ధృవపత్రాలు సృష్టించినట్లు కూడా ఈడీ తెలిపింది. ఈ రాకెట్‌లో ఏజెంట్లు, సబ్-ఏజెంట్ల నెట్‌వర్క్ కీలకంగా వ్యవహరించిందని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు.



# ఓయూలో కేసీఆర్ కప్ - 2026 క్రికెట్ టోర్నమెంట్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి నరేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి భారీ క్రికెట్ టోర్నమెంట్ (కేసీఆర్ కప్ – 2026) ను శుక్రవారం ఓయూలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంపల్లి నరేష్ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని అన్నారు. యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల నుంచి దాదాపు 25 టీమ్ లు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 20వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరమళ్ళ రామనర్సింహా, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పెద్దమ్మ రమేష్, చాటారి దశరథ,రమేష్ గౌడ్, ఓయూ బిఆర్ఎస్వి నాయకులు పవన్కుమార్, నాగేందర్, సురేష్, హరీష్,బండి భారత్, కార్తీక్ రెడ్డి, సాధనందు, యస్వంత్, మహేందర్, నితీష్, సతీష్,రవి కిరణ్, విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అంబీర్ చెరువు అభివృద్ధికి ప్రజల గళం

## – సైబరాబాద్ కమిషనర్‌ను కలిసిన కాలనీల ప్రతినిధులు



కూకట్ పల్లి; ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ సృజనను కలిసి వినతిపత్రం సమర్పించారు. చెరువు పరిరక్షణ, శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, లైటింగ్ సదుపాయాలు వంటి అంశాలపై స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువు చుట్టూ పెరుగుతున్న ఆక్రమణలు, మురుగు నీటి ప్రవాహం, పారిశుధ్య లోపాలు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ సృజన శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే చెరువును స్వయంగా సందర్శించి ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో చెరువును ఆదర్శవంతమైన ప్రజా వనరుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, శ్రీమతి ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఐక్యతతో ముందుకు వచ్చిన ఈ వినతిపత్రం నేపథ్యంలో అంబీర్ చెరువు అభివృద్ధికి త్వరలోనే చర్యలు ప్రారంభమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.



# మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం మూసాపేటలో జోష్‌తో సంబరాలు

## – కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తూము వేణు

కూకట్‌పల్లి; ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) : మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని మూసాపేటలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. మూసాపేటలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (బి బ్లాక్) తూము వేణు నేతృత్వంలో కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి ఉత్సాహభరితంగా వేడుకలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతూ, “మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఈ అద్భుత విజయానికి ప్రజల విశ్వాసమే ప్రధాన కారణం. అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం పట్ల మా కట్టుబాటుకు ప్రజలు మద్దతు తెలిపినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు” అని అన్నారు. ఈ గర్వకారణమైన వేడుకల్లో తూము వినయ్ కుమార్, మహేష్ గౌడ్, ఎ. మల్లేష్, బి. ప్రభాకర్ రావు, మోషిన్, అమీర్, జోజమ్మ, నయూమ్, జాకీర్, టింకు, అవినాష్, కరమ్మతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు మరియు ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు నినాదాలతో, మిఠాయిలు పంచుకుంటూ, పటాకులు కాల్చుతూ విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, “ఈ విజయం కేవలం ఎన్నికల గెలుపు మాత్రమే కాదు; ఇది ప్రజల ఆశలు, విశ్వాసాలకు ప్రతిఫలం. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో ప్రజాసేవ చేయడం మా ధ్యేయం” అని తెలిపారు. మూసాపేటలో జరిగిన ఈ విజయోత్సవం స్థానిక ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, కార్యకర్తల మనోధైర్యాన్ని మరింత పెంచింది. కాంగ్రెస్ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం సత్యం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఎల్లప్పుడూ గెలుస్తాయని మరోసారి స్పష్టం చేసింది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి

## ప్రజాపాలనకు ప్రజల మెగా మద్దతు: బండి రమేష్



కూకట్ పల్లి, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారన్న విషయాన్ని ఈరోజు జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా నిరూపించాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బుధవారం నిర్వహించిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద శేరీ సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచిపెట్టి, బాణాసంచా కాల్చుతూ విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకుంటూ “కాంగ్రెస్ జిందాబాద్” “రేవంత్ రెడ్డి జిందాబాద్”, “రాహుల్ గాంధీ జిందాబాద్” అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, వారి అభిమానమే ఈ విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనకు ప్రజల ఆదరణ ఎంత ఉందో ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. థండర్ మెజార్టీ ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రజలు మరోసారి తమ మద్దతును స్పష్టంగా వ్యక్తం చేశారన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ మరియు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాన్ని సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడానికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు మున్సిపాలిటీలలో మువ్వన్నెల జెండా విజయకేతనం

## సంతోషాన్ని వెలిబుచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపాలిటీల లో భాగంగా ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో భాగంగా భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట,చౌటుప్పల్, పోచంపల్లి,మోత్కూరు లలో శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో విజేతల పేర్లు ఇలా ఉన్నాయి. భువనగిరి పట్టణ మున్సిపాలిటీలో 35 కౌన్సిలర్ అభ్యర్థులు విజేతల పేర్లు ఇలా ఉన్నాయి.. లిభువనగిరి మున్సిపాలిటీలో...కాంగ్రెస్ 22,బిజెపి 4,బీఆర్ఎస్ 4,స్వతంత్ర అభ్యర్థులు 5, 5 విజయం సాధించిన వారి పేర్లు ఇలా ఉన్నాయి. 1.ఏలే భువనేశ్వరీ–బిఆర్ఎస్,2 పోలిశెట్టి అనిల్..కాంగ్రెస్ 3.పాల్తీయ వెంకటేష్– కాంగ్రెస్,4. అరుణ పూర్ణ చందర్ – స్వసంత అభ్యర్థి,5. – తుమ్మల నాగేష్..బీజెపి యాస్మిన్, 6.జంగిటి వినోద్ కుమార్ –కాంగ్రెస్,7 కుక్కదూగు పద్మ సోమయ్య– కాంగ్రెస్ 8. తాహీరా బబ్లు – ఇండిపెండెంట్,9. బొంతల నరసింగ్ రావు..కాంగ్రెస్

10 బింగి నరేష్ – కాంగ్రెస్,11 గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి కాంగ్రెస్,12 తోటకూరి విజయలక్ష్మి వెంకటేశం కాంగ్రెస్,13 గుర్రాల సంతోష శ్రీనివాస్ కాంగ్రెస్,14 తుమ్మేటి పాండు– స్వతంత్ర అభ్యర్థి,15 గంటెపాక నజియా రహిమ జంగయ్య.. కాంగ్రెస్–16.బోజన శారద.. బిజెపి,17 చెన్న స్వాతి మహేష్ – బి ఆర్ ఎస్,18 పాశం అమర్ నాథ్.. స్వతంత్ర అభ్యర్థి,19 బండారు స్వర్ణలత– బీజేపీ,20 పచ్చళ్ళ జగన్మోహన్.. కాంగ్రెస్,21 ఒంగేటి సుచరిత భాస్కర్ రెడ్డి– బిజెపి,22 జోలిగం విఘ్నేష్ కాంగ్రెస్, 23 బర్రె పూజిత జహంగీర్ కాంగ్రెస్,24 చల్లగురుగుల రాఘుబాబు..కాంగ్రెస్,25 బెండ స్వరుప లాల్ రాజ్, కాంగ్రెస్,26 చీమల జీబర్ బీఆర్ఎస్,27 బురనోద్దీన్ కాంగ్రెస్,28. సుధా గాని సరిత కాంగ్రెస్,29. పోతంశెట్టి మంజుల వెంకటేష్ కాంగ్రెస్,30.ఎండి లయక్ అహ్మద్.. కాంగ్రెస్,31. తపస్సుమ కాంగ్రెస్,32. బర్రె సంఘవి స్వతంత్ర అభ్యర్థి,33. నాకోటి నాగేష్ టీఆర్ఎస్,34. సరగడ రాజ్యలక్ష్మి అమర్..కాంగ్రెస్,35. తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించారు... ఆలేరు మున్సిపాలిటీలో 21 ఉండగా.. 12... లో కాంగ్రెస్ 7, బిఆర్ఎస్ 3,బీజేపీ 2, చౌటుప్పల్ మున్సిపల్టీలో 20 వార్డులు ఉండగా ఇందులో 12 కాంగ్రెస్, 3 బిజెపి, 3 బి ఆర్ ఎస్,1 సిపిఎం,1 స్వతంత్ర అభ్యర్థి, లియాదగిరిగుట్టలో 12 ఉండగాలి 8 కాంగ్రెస్,2 బిజెపి,1, సిపిఐ, 1 స్వతంత్ర అభ్యర్థి, పోచంపల్లిలో 13 ఉండగా... కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 6, బిజెపి 1, మోత్కూర్ లో... 12 ఉండగా 8 కాంగ్రెస్,3 బీఆర్ఎస్,1 స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఏది ఏమైనా యాదాద్రి భువనగిరి జిల్లా లో ఆరు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడంతో ఆయా మున్సిపాల్టీల ప్రజలకు భువనగిరి ప్రజలకు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, లు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ

ఎల్బీనగర్ (వాయిస్ టుడే) : ఎల్బీనగర్ నియోజకవర్గంలో తెలంగాణ వైద్య–ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన సంఘ డైరీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం గౌరవ అధ్యక్షులు, కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు సంఘ నాయకుడు మిద్దెల జితేందర్ ముఖ్య అతిథులుగా హాజరై డైరీని విడుదల చేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ వైద్య మరియు ప్రజారోగ్య శాఖ ఉద్యోగులు ప్రజలకు అందిస్తున్న సేవలు అమూల్యమని అన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా సంఘం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, పదోన్నతులు, వేతనాలు మరియు ఇతర పరిపాలనా సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజారోగ్య రంగం బలోపేతానికి ఉద్యోగుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, నాయకులు, సభ్యులతో పాటు వైద్య–ప్రజారోగ్య శాఖ అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్, మల్లయ్య, రామచంద్రయ్య, సరిత, బండి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కొండంత అండగా కల్యాణ లక్ష్మి పథకం ఎమ్మెల్లే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్13 ఫిబ్రవరి (వాయిస్ టుడే) : బోరబండ డివిజన్, లో జయ శంకర్ కమ్యూనిటీ హాల్ లో కళ్యాణ్ లక్ష్మి (28), షాదీ ముబారక్ (52) చెక్కుల పంపిణి కి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొని ?80 లక్షల రూపాయల విలువగల చెక్కులని పంపిణి చేసిన మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసిఉద్దీన్ సతీమణి హబీబా సుల్తానా. ఈ కార్యక్రమం లోఖైరతాబాద్ ఎమ్మార్వో ప్రేమ్ కుమార్, ..కాంగ్రెస్ నాయకులు. అశోక్..రావినాయుడు.. వేముల వేరేషం.. రాము నాయక్.. బండారి కుమార్.. బండారి యాదయ్య..యూసుఫ్. కుసురు..కవిత. ఏజాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవాదులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

## – ప్రిన్సిపల్ జడ్జి కరణ్ కుమార్ పిలుపు

హైదరాబాద్ ; ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లాలో ప్రతిరోజూ కోర్టు వ్యవహారాలతో బిజీగా ఉండే న్యాయవాదులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కరణ్ కుమార్ సూచించారు. సమయాభావం వల్ల చాలా మంది న్యాయవాదులు ఆసుపత్రులకు వెళ్లి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి కోర్టు ప్రాంగణంలో నిర్వహించే వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ మరియు అపోలో హాస్పిటల్స్ (జూబ్లీహిల్స్) సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, కక్షిదారులు కలిపి సుమారు 680 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రక్తపోటు (బిపి), మధుమేహం వంటి సాధారణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాసెట్టి కార్తీక్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. న్యాయ వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారానే వృత్తి బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలమని జడ్జి కరణ్ కుమార్ స్పష్టం చేశారు.



# సేవా కార్యక్రమాలతో ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి: ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో, అలాగే ఎస్కెడికెవై చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కేక్ కటింగ్ కార్యక్రమం మరియు పేద ప్రజలకు ఫుడ్ పాకెట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రేమ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవాభావం మరియు ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును కొనియాడారు. అనంతరం అవసరమైన వారికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసి, సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గోగిశెట్టి భాస్కర్, తుమ్మల మోహన్ కుమార్, గోపి, సుబ్బు, వెంకట్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ.యూ విద్యార్థి నాయకులపై అక్రమంగ పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయ్యాలి

## పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయ్యాలంటూ ప్రగతీశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంద నవీన్, శ్రీనివాసు లు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఉస్మానియా యూనివర్సిటీ సెంటినరి హాస్టల్ కు తన కూతురుని చూడడానికి వచ్చిన తల్లిని, సాయంత్రం మూడు గంటల నుండి హాస్టల్లోకి అనుమతించకుండా గేట్ వద్దే నాలుగు గంటలపాటు నిలబెట్టి ఇబ్బంది పెట్టిన డైరెక్టర్ కళ్యాణి లక్ష్మి వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆర్ట్స్ కళాశాల ముందు విద్యార్థినిలు ధర్నా నిర్వహించిన సందర్భంగా, ఈ నిరసన ధర్నాకు అక్కడున్న విద్యార్థి నాయకులు మద్దతు తెలుపుతూ రాత్రి పది గంటలనుండి ఉదయం ఏడు గంటల వరకు తమ నిరసనను కొనసాగించినా డైరెక్టర్ కళ్యాణి లక్ష్మి నుండి కానీ అధికారుల నుండి కానీ ఎలాంటి స్పందన రాకాపోగా పైగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న పిడిఎస్యు ఓయూ అధ్యక్షులు ఆసిఫ్, సైదులు, శ్రీధర్, శ్రీకాంత్, శ్రీకర్, వినోద్ నాయక్,రామకృష్ణ, రత్నశేఖర్ రెడ్డి,సునీల్, సృజన్ మొదలగు పది మంది విద్యార్థి నాయకులను అరెస్టు చేసి 126(2),223,292 సెక్షన్స్ ప్రకారం కేసులు బనాయించాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఒకవైపు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలు అడగకుండానే ఏడవ గ్యారంటీ అయినా ప్రజాస్వామ్య పాలనను అందిస్తున్నామంటుంటే మరోవైపు పోలీసులు ఇలా వ్యవహరించడం దేనికి సాంకేతమో సమాధానం చెప్పాలన్నారు. ప్రజా స్వామ్యబద్ధంగా నిరసనను తెలియజేస్తున్న వారిపై కేసులు మోపడమంటే ముమ్మాటికీ అప్రజాస్వామ్య పాలనే అన్నారు. యూనివర్సిటీలో ఉన్న సమస్యల పరిష్కారానికై విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినపుడు అధికారుల కంటే ముందు పోలీసు వారు స్పందించడం హాస్యాస్పదమన్నారు. పోలీసుల అత్యుత్సాహ ప్రదర్శనతో క్యాంపస్ డెమోక్రసీని దెబ్బ తీయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. విధులను సక్రమంగా నిర్వహించని డైరెక్టర్ కళ్యాణి లక్ష్మి ని వెంటనే విధుల్లో నుండి తొలగించి,ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిపోయి. న్యాయం చేయండని అడిగిన వారిపై కేసులు పెట్టడమంటే పోలీసులు ఎవరి కోసం పని చేస్తున్నారో తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థి నాయకులందరిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయ్యాలని డిమాండ్ చేసారు. లేని వర్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమలు ఎదుర్కొక తప్పదని హేచ్చరించాారు.



## భగత్ సింగ్ యువ దినోత్సవాలను జయప్రదం చేయాలీ

### మాజీ ఎమ్మెల్సీ చిరుపల్లి సీతారాములు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): స్వాతంత్రోద్యమంలో వీరోచితంగా పోరాడి, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిని విద్యార్థులు, యువత అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్సీ చిరుపల్లి సీతారాములు సూచించారు. ఈ మేరకు శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన స్మారక క్రీడోత్సవ ఆహ్వాన కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిబ్రవరి 23 నుండి మార్చి 23 వరకు జరిగే స్మారక యువజన ఉత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ యొక్క త్యాగం, పోరాట పటిమ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. భగత్ సింగ్ కుల, మత తత్వాన్ని వ్యతిరేకించి పోరాడారనీ, మత సామరస్యం కోసం పాటుపడ్డారన్నారు. దేశం కోసం పోరాడి త్యాగాలు చేసిన వారి చరిత్రను నేడు వక్రీకరిస్తున్నారనీ అన్నారు. లౌకిక తత్వం, ప్రజా స్వామ్యం, రాజ్యాంగం పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు జె కే శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ లు, మాట్లాడుతూ ఈ క్రీడ ఉత్సవాలు విద్యార్థులు యువతలో సామాజిక చైతన్యాన్ని పెంచుతాయని అన్నారు. నేడు విద్యార్థులు యువత గంజాయి డ్రగ్స్ మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులు, యువతలో చైతన్యవంతం తీసుకొచ్చే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు విద్యార్థులను గంజాయి మత్తులో ముంచి విద్య, ఉద్యోగాలు, వైద్యం,నిరుద్యోగ సమస్యలపై మాట్లాడకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులను గంజాయి,డ్రగ్స్ మత్తు తో పాటు, కులం మత్తు, మతం మత్తు, మతోన్మాద మత్తులోకి దించుతున్నారని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భగత్ సింగ్ కోరుకున్న విధంగా మతసామరస్యం కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత విద్యార్థులు పోరాడాలన్నారు. విద్యార్థులు యువత దేశభక్తి, అభ్యుదయ ఆలోచనలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సే నో టూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం భగత్ సింగ్ స్మారక క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని చెప్పినా, గంజాయి మాఫీయా ఆగడాలు మాత్రం ఆగడం లేదన్నారు. విద్యార్థులు యువత వర్తమాన రాజకీయ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తామని అన్నారు. అందరికీ విద్యా, అందరికీ ఉద్యోగాలు వచ్చేవరకు ప్రభుత్వంపై పోరాడాలని సూచించారు. డి.వై.ఎఫ్.ఐ, ఎస్.ఫ్.ఐ జిల్లా కార్యదర్శిలు జావీద్, అశోక్ రెడ్డి లు మాట్లాడుతు నెల రోజులు జరిగే ఈ ఉత్సవాలలో క్రికెట్, కబడ్డీ,ఖోఖో, చేస్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు టుకే రన్, భగత్ సందేశ్ ర్యాలీ, ముగింపు సభ కార్యక్రమాలు ఉంటాయన్నారు.విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ మాజీ నాయకులు మహేందర్, శ్రీనివాస్ రావు, కిరణ్, సైదులు, వీరయ్య, రాములు, కృష్ణ,ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లెనిన్, హ్మాస్మి బాబు, నాగేందర్, శ్రీమాన్, రాజయ్య, శ్రీనివాస్, రజనీకాంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## రాంగోపాల్ పేట్ డివిజన్‌లో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్: ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ డంకా మోగించడంతో రాంగోపాల్ పేట్ డివిజన్ లోని మహంకాళి దేవస్థానం సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మున్సిపాలిటీలలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన మాదిరిగానే రాబోయే జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికలలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలోని జిల్లాలు,పట్టణాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గెలుపుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ , మాణిక్యం ప్రభు , మండల అఖిల్ , ఈశ్వర్ , దుర్గయ్య , వెంకటేష్ , సురేష్, సరిత , శీలం జయ , చందు, ఖాదర్ , యాసీన్ , అజార్ ,లాలాబాయి , శివ , శ్రీనివాస్ , కార్తీక్ , మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోంది

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్ (వాయిస్ టుడే): రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల ఆశీస్సులు పొందలేక కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడెం కార్పొరేషన్ 32వ డివిజన్‌లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన గుగులోత్ రాంబాబును పోలీసులతో బెదిరించి తీసుకెళ్లారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కాంగ్రెస్ వికృత చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దీవెనలతో గెలిచిన తమ అభ్యర్థులను బెదిరించి అక్రమంగా మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతోందని ఆయన మండిపడ్డారు. బెదిరించి తీసుకెళ్లిన రాంబాబును వెంటనే కుటుంబ సభ్యులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలీసులు ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించిన ఎంపీ, కొత్తగూడెం ప్రజల తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఇదే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తుందని వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు.



## శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 13: వాయిస్ టుడే: మహా శివరాత్రి సందర్భంగా కాచిగూడ డివిజన్ నెహ్రూనగర్ లోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం. వెంకట రమణ, కాలేరు రామకృష్ణ. డి. భరత్ రాజ్, పి.వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేవంలో వారు మాట్లాడుతూ ఆలయం వద్ద భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయాన్ని అందంగా రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకిరంచారు. శివరాత్రి రోజున భక్తులకు లింగ స్పర్శ దర్శ ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరిగే విధంగా ఇక్కడ పూజా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత 68 సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణంలో శివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎం. విశ్వనాథ్, డి.రమేష్, డి.శ్యాంసుందర్, ఎం.కృష్ణంరాజు, వెంకట్ రాజు, ఉదయ్ కుమార్, చంద్రకాంత్, లక్ష్మీనారాయణ, శ్యామ్ రావు, అనిల్, ఉషారాణి, వేణుగోపాల్, సత్యనారాయణ, కె.శ్రీనివాస్, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి, ఆర్.శ్రీధర్, బి.గణేష్, శ్రావణ్, బి.రమేష్ కుమార్, వికాస్, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటైన్స్ డే వేడుకలను నిషేధించాలని భజరంగ్ సేన నిరసన



హైదరాబాద్, ఫిబ్రవరి 13(వాయిస్ టుడే) : ఫిబ్రవరి 14న నిర్వహించే 'వాలెంటైన్స్ డే' ను నిషేధించాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ సేన ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాలెంటైన్స్ గ్రీటింగ్ కార్డులను, వాలెంటైన్స్ పోస్టర్లను భజరంగ్ సేన కార్యకర్తలు, నేతలు దగ్ధం చేశారు. వాలెంటైన్స్ డే వేడుకలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. వాలెంటైన్స్ డే వేడుకలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మాన్ని కాపాడటంతో భజరంగ్ సేన ముందుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భజరంగ్ సేన నేతలు ప్రభు బిరాదర్, రాఘవ, ఆర్తీ, మనోజ్ మెగల్గిద్ది, నరేష్, సునీల్, శ్రీనివాస్, రవి కుమార్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఈక్విటీ నిబంధనలను వెంటనే అమలు చేయాలి

### ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్...

### ఏఐఓబిసిఎస్ఏ కాగడాల ర్యాలి..

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల యూజీసి తీసుకొచ్చిన నూతన ఈక్వటి నిబంధనలను అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తూ ఓయూలో పెద్ద ఎత్తున కాగడాల ర్యాలి నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జాతియ అధ్యక్షుడు కిరణ్ కుమార్, టిపిసిసి ఒబిసి సెల్ కన్వీనర్ కేతూరి వెంకటేష్, ఒబిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆల్ల రామకృష్ణ లు పాల్గొని కాగడ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ నూతన ఈక్విటీ నిబంధనలపై సుప్రీంకోర్టు విధించిన స్టేను ఎత్తివేసే విధంగా యూజీసి, కేంద్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య సంస్థలలో బిసి,ఎస్సి, ఎస్టి లపై జరుగుతున్న కుల వివక్షతను అడ్డుకోవడం కోసం తీసుకొచ్చిన నిబంధనలను సుప్రీం కోర్టు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వెంటనే స్టే ఎత్తివేసి అత్యున్నత న్యాయస్థానం గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్ మాట్లాడుతూ




ఈ దేశంలోని అగ్రవర్ణాలు మండల్ కమీషన్ రిపోర్ట్ ఆధారంగా ఓబిసి లకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న సమయంలో అల్లర్లు సృష్టించినట్టుగానే, ఇప్పుడు కూడ ఉద్దేశ పూర్వకంగా అల్లర్లు సృష్టించి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. ఓబిసి లకు ఉన్నత విద్యాసంస్థలలో రక్షణ కల్పించాలని ఎఐఓబిసిఎస్ఎ దశాబ్ద కాలంగా డిమాండ్ చేస్తుందన్నారు. దానికి అనుకూలంగ ఇటీవల యూజీసి తీసుకొచ్చిన నిబంధనలలో ఓబిసిలను చేర్చారని తెలిపారు. ఓయూ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు కుల వివక్ష ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకునప్పటికి అగ్రవర్ణాలు విద్యాసంస్థలలో వారి ఆధిపత్యపు ధోరణిని కొనసాగించడానికే కోర్టు ద్వార యూజీసి రెగ్యులేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. యూజీసి నిబంధనలు అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేసి ఈక్విటీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ లక్షీనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, ప్రశాంత్, ఓయూ వైస్ ప్రెసిడెంట్ సారిక ముదిరాజ్, జనరల్ సెక్రటరి సూర్య, సెక్రటరీ విజయ లక్ష్మీ, జాయంట్ సెక్రటరీ శివ యాదవ్, హంస, నామా సైదులు, జార్జిరెడ్డి పిడిఎస్‌యూ అధ్యక్షులు డా.నాగెశ్వర్ రావు, టిడిఎస్ఎఫ్ విజయ్ నాయకక్, విద్యార్థి నాయకులు అశ్విణ్, వికాస్ యాదవ్, జనరల్ సెక్రటరి సూర్య, ఒర్సు మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ కైవసం చేసుకున్న కాంగ్రెస్



**- 31 స్థానాలలో కాంగ్రెస్ గెలుపు**

**- 14 స్థానాలకు పరిమితమైన బిఆర్ఎస్**

మిర్యాలగూడ ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): ఉత్కంఠ బరితంగా సాగిన మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ 31 స్థానాలను గెలుపొందగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 14 స్థానాలకు పరిమితమైంది. ఒక స్థానం బీజేపీ గెలుచుకోగా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒక స్థానం, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. మ్యాజిక్ ఫిగర్ కన్న ఎక్కువ స్థానాలు గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోనుంది. కాక 18 వ వార్డు బూడిద సైదులు ఒక్క ఓటుతో గెలవగా రీ కౌంటింగ్ నిర్వహించారు. అయినప్పటికీ ఒక్క ఓటు ఆదికం రావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూడిద ప్రజలు గెలుపు పొందినట్లుగా అధికారులు ప్రకటించారు.





### మిర్యాలగూడ మున్సిపాలిటీ

1 వార్డ్ : గడ్డం దీపిక ( BRS )
2 వార్డ్ : గుడిసె జానకమ్మ ( BRS )
3 వార్డ్ : బంటు పద్మ ( కాంగ్రెస్ )
4 వార్డ్ : పుట్టపాక శీను ( AIFB ) 34
5 వార్డ్ : రావూరి అరుణ ( BRS )
6 వార్డ్ : ఆడోతు అశోక్ (కాంగ్రెస్ )167
7 వార్డ్ : సందేశి రజిని ( BRS )
8 వార్డ్ : ఆంగోతు చక్రపాణి ( కాంగ్రెస్ )
9 వార్డ్ : అవుట శ్రీనివాస్ ( కాంగ్రెస్ )
10 వార్డ్ : తిరుమలగిరి గీత(కాంగ్రెస్ )
11 వార్డ్ : మర్రి అంజిబాబు ( BRS )
12 వార్డ్ : దీరావత్ స్వర్ణ ( కాంగ్రెస్ )
13 వార్డ్ : తిరుమలగిరి వజ్రం( BRS )
14 వార్డ్ : వడ్డేపల్లి శ్రీను ( BRS )
15 వార్డ్ : ఆర్క్ శ్రీజ ( కాంగ్రెస్ ) 95
16 వార్డ్ : జన్నపాల సునీత ( BRS )
17 వార్డ్ : నూకల కవిత ( కాంగ్రెస్ )
18 వార్డ్ : బూడిద సైదులు ( కాంగ్రెస్ )1
19 వార్డ్ : ఎర్రమళ్ళ దినేష్ ( BRS )1070
20 వార్డ్ : దేశిడి శ్రీలేఖ ( కాంగ్రెస్ )
21 వార్డ్ : నాగరాజు ( బీజేపీ ) 350
22 వార్డ్ : పద్మ శెట్టి లక్ష్మి ( BRS )
23 వార్డ్ : ఎండి ఎలియాస్ ( BRS )
24 వార్డ్ : తీరంశెట్టి సీత ( BRS )
25 వార్డ్ : ఆడోత్ మనోజ్ ( కాంగ్రెస్ )
26 వార్డ్ : పొదిల నిక్షిత్ ( ఇండిపెండెంట్ )
27 వార్డ్ : గొట్టిముక్కుల ఝాన్సీ ( కాంగ్రెస్ )
28 వార్డ్ : గంగుల బిక్షం ( BRS )
29 వార్డ్ : షేక్ జావీద్ ( కాంగ్రెస్ )
30 వార్డ్ : ఆలగడప విజయ కుమారి ( కాంగ్రెస్ )
31 వార్డ్ : చిలుకూరి సుధా ( కాంగ్రెస్ )
32 వార్డ్ : మహమ్మద్ హమీదుద్దీన్ ( కాంగ్రెస్ )
33 వార్డ్ : షేక్ సాహేర బేగం ( కాంగ్రెస్)
34 వార్డ్ : దైద స్వప్న ( కాంగ్రెస్ )
35 వార్డ్ : దైద సోంసుందర్( కాంగ్రెస్ )
36 వార్డ్ : అబ్దుల్లా ( కాంగ్రెస్ )
37 వార్డ్ : పెద్ది శీను ( BRS )
38 వార్డ్ : కోడిరెక్క భవాని ( కాంగ్రెస్ )
39 వార్డ్:మహమ్మద్ అబ్దుల్ సలీం (కాంగ్రెస్ )470
40 వార్డ్ : మిట్టపల్లి శ్రీదేవి ( కాంగ్రెస్ )
41 వార్డ్ : గుడిపాటి శిరీష ( కాంగ్రెస్ )761
42 వార్డ్ : సోమగాని చంద్రకళ ( కాంగ్రెస్ )
43 వార్డ్ : మహమ్మద్ షభానాబేగం (కాంగ్రెస్)
44 వార్డ్ : మలగం రమేష్ ( కాంగ్రెస్ )535
45 వార్డ్ : బంటు వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్ ) 850
46 వార్డ్ : బంటు శ్రీను ( కాంగ్రెస్ )406
47 వార్డ్ : ఫరూకి మహమ్మద్ ( కాంగ్రెస్ )
48 వార్డ్ : పందిరి అనిత ( కాంగ్రెస్ )604



## చొప్పదండిలో కాంగ్రెస్ విజయకేతనం

### బోయినపల్లిలో సంబరాలు..

### ఇదే జోష్ తో జెడ్పిటిసి ఎంపీపీ విజయకేతనం ఎగరవేస్తాం

బోయినపల్లి ఫిబ్రవరి 13 ( వాయిస్ టుడే ప్రతినిధి) : మున్సిపల్ ఎన్నికల ఫలితలలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో 85% కి పైగా కార్పొరేషన్ లను మున్సిపాలిటీ లను కైవసం చేసుకున్న సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్ లు పంపిణి చేసి ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని ఆధరించి కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ప్రభుత్వనికి అండగా నిలిచిన చొప్పదండి పట్టణ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు, ధన్యవాదములు రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండల ప్రజల అందరి సహకారంతో విజయం సాధిస్తాం మండలంలోని ఎంపీపీ జడ్పిటిసి స్థానాన్ని కైవాసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నాంఅని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్,సర్పంచ్ లు నల్ల మోహన్, ఏనుగుల కనుకయ్య, ఉయ్యాలా శ్రీనివాస్, కౌడగాని వెంకటేష్, గంగాధర లక్ష్మన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మెరుపుల మహేష్, సంబ లక్ష్మిరాజ్యం, సత్యనారాయణ రెడ్డి, ధర్మయ్య,సువిన్ యాదవ్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, చంద్రగిరి వెంకటేష్, చంద్రయ్య, మునిందర్, జగిరి వెంకటేష్,నేరెళ్ల అంజయ్య, ధనుంజయ్, దిలీప్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

   

## కోదాడ మున్సిపాలిటీలో గెలిచిన మున్నూరు కాపు ముద్దుబిడ్డలు



కోదాడ ,ఫిబ్రవరి 13: రామ్ శెట్టి ఉదయశ్రీ 8 వ వార్డు (727),ఎల మందల నరసయ్య 17 వార్డు(356),తోట జ్యోతి శ్రీనివాస్ 28 వ వార్డు(764), పాశం శ్రీనివాస్ 32 వ వార్డ్ (44), పారా సత్యవతి సీతయ్య 35 వ వార్డ్(794.) ఓట్లతో గెలిచారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

కృష్ణా జిల్లా-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 33/11కేవీ వీరపనేనిగూడెం సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును.. (14-02-26) శనివారం ఉదయం 08:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు వీరపనేనిగూడెం, తెంపల్లి, బల్లిపర్రు, మర్లపాలెం హౌసింగ్ కాలనీ, మెట్లపల్లి, కొత్తగూడెం, చింతగుంట, కంద్రిక, చిక్కవరం, ఉష స్పిన్నింగ్ మిల్, జై శ్రీ పాలిమర్స్, గొల్లనపల్లి, బిబి గూడెం, ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు,పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసులు

### నోటీసులు జారీచేసిన డిఈఓ

### కంటితుడుపు చర్య అంటున్న ప్రజలు

**వాయిస్ టుడే కథనానికి స్పందన**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: కాజీపేటలోని సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత గొడ్డలితో చెట్టును కొట్టించిన ఘటనపై వాయిస్ టుడే దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన విద్యార్థుల? లేక కార్మికుల? కథనంపై హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు నోటీసులు స్పందించారు. ఈ ఘటనకు భాధ్యులైన పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారులు షోకాజ్ నోటీసులు జారీచేసినట్టు సమాచారం. విద్యార్థులు చెట్టుపైకి ఎక్కి గొడ్డలితో కొమ్మలను నరికే సమయంలో చెట్టు పైన ఉన్న 11ఎజ విద్యుత్ వైర్ల నుండి విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టిన లేక చెట్టుపై నుండి విద్యార్థులు జారిపడిన ప్రమాదం తీవ్రంగా జరిగేది. ఇంత అజాగ్రత్తగా ఉపాధ్యాయులు విద్యార్థులతో పనిచేయిస్తే జిల్లా అధికారులు మాత్రం కంటితుడుపు చర్యగా కేవలం షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు ఇలాంటి ఘటనలు మరల ఎక్కడ కూడా పునరావృత్తంకాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని..ఈ ఘటనకు కారణమైన ఉపాధ్యాయులపై,సిబ్బందిపై తీవ్ర చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


వాయిస్ టుడే
13 Feb 2026 - Page 9

వీళ్లు విద్యార్థుల? లేక కార్మికుల??

తన దృష్టికి రాలేదని మాట దాటేసిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్

ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు..

నా దృష్టిలో లేదు.. ఇంచార్జ్ ప్రిన్సిపాల్



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

### టీ పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, వికారాబాద్ మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్గా అన్ని వార్డుల్లో స్థానిక శాసనసభ్యులు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల వల్లే తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ కార్పొరేషన్లలో, అదేవిధంగా వికారాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో ప్రజలు పట్టం కట్టారని అన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ధీమా వ్యక్తం చేశారు.

## నేరేడుచర్ల 14వ వార్డులో జనసేన అభ్యర్థి సరికొప్పుల విజయలక్ష్మీ విజయం



నేరేడుచర్ల, ఫిబ్రవరి 13: వాయిస్ టుడే: మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల 14వ వార్డు నుంచి జనసేన పార్టీ తరపున పోటీ చేసిన సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వర రావు గెలుపొందారు. ఈ సందర్భంగా జనసేన నుంచి గెలుపొందిన విజయలక్ష్మీ నాగేశ్వర్ రావుకు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు అభినందనలు తెలియజేశారు. విజయలక్ష్మి గెలుపునకు సహకరించిన ఓటర్లకు, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విజయలక్ష్మీ కి పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో గెలిపించే విధంగా తొడ్పాటు అందించిన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విబిజి ఫౌండర్ మడిపడిగె రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అత్యధిక మెజార్టీతో గెలిపించిన హుస్సేనాబాద్ కాలనీ ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉంటా

### - హుస్సేనాబాద్ కాలనీ 14వ వార్డు కౌన్సిలర్ తుమ్మేటి పాండు యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి మున్సిపల్ ఎన్నికలలో 14 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తుమ్మేటి పాండు యాదవ్, అత్యధిక ఓట్లు 954 ఓట్లు సాధించి భువనగిరి మున్సిపాలిటీలో మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా 11వ వార్డు అభ్యర్థిని గంజి శ్రీవాణి గణేష్ రెడ్డి 860 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. భువనగిరి మున్సిపల్ 35 వార్డులకు జరిగిన ఎన్నికలలో 22 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా, బిజెపి 4, బీఆర్ఎస్ 4, స్వతంత్ర అభ్యర్థులు 5గురు విజయం సాధించారు. ఈ సందర్భంగా 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన తుమ్మేటి పాండు మాట్లాడుతూ తాను మున్సిపల్ కౌన్సిలర్ గా మూడు పర్యాయాలు పోటీ చేసి అపజయం పాలైనప్పటికిని తాను హుస్సేనాబాద్ కాలనీనీ అంటి పట్టుకుని ఉంటూ.. ప్రజాసేవనే తన కర్తవ్యంగా పనిచేస్తూ ప్రజాభివృద్ధిలో పాలుపంచుకున్నానని, అందుకే హుస్సేనాబాద్ గ్రామ కాలనీ ప్రజలు భువనగిరి పట్టణంలో అన్ని వార్డుల కన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడం తనకెంతో సంతోషాన్నిస్తుందన్నారు. తన గెలుపునకు కృషి చేసిన హుస్సేనాబాద్ గ్రామ కాలనీ ప్రజలకు, మహిళలకు, యువతి యువకులకు, ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏది ఏమైనా సరే కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా, తనకు ఒక్క ఫోన్ కాల్ చేసినా...ఇంటి వద్దకు వచ్చినా.. వారి సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎల్లవేళలా వారు వెన్నంటి ఉంటానని 14వ వార్డ్ కౌన్సిలర్ తుమ్మేటి పాండు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను 14వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ, అదనపు కలెక్టర్ భాస్కరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నారు.



## నల్గొండ జిల్లా చిట్యాల లో ట్రాన్స్ జెండర్ ఘనవిజయం

నల్గొండ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలో ట్రాన్స్ జెండర్ అయినటువంటి నాగిళ్ల సుధాకర్ స్వతంత్ర పార్టీ అభ్యర్థి గా 102 ఓట్లతో ఘనవిజయం సాధించి ఓటర్లను ఆశ్చర్యపరిచారు.. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిగా అయినటువంటి చిట్యాల మాజీ సర్పంచ్ జిట్టా నగేష్ పై పోటీచేసి గెలిపొందారు.



## వేయి స్తంభాల దేవాలయంలో వీరశైవ లింగాయత్ డైరీ ఆవిష్కరణ

వరంగల్, ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : మహాత్మా బసవేశ్వరుని మార్గదర్శకత్వంలో వీరశైవ లింగాయతులు ధర్మాచరణతో జీవిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత అన్నారు. శుక్రవారం ఉదయం చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్/లింగ బలిజ సంఘం రూపొందించిన 2026 సంవత్సర డైరీని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ పాల్గొన్నారు. లింగాయత్ సమాజానికి సంబంధించిన పూర్తి సమాచారంతో ప్రత్యేక ఆకర్షణగా డైరీని రూపొందించినందుకు డిప్యూటీ కమిషనర్ నిర్వాహకులను అభినందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, వీరశైవులు సహజంగా శివుడిని ఆరాధిస్తూ బసవేశ్వరుడి ప్రేరణతో భక్తి భావంతో జీవిస్తారని చెప్పారు. సమాజ హితం కోసం సమభావంతో జీవనం గడపడం వారికి ప్రత్యేక లక్షణమని పేర్కొన్నారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ప్రతినిధులు పట్నం శెట్టి వీర సోమయ్య, నానం రాజయ్య, గుండవరం విధుమౌళి, పట్నం శెట్టి శైలేష్ ప్రసాద్, దుర్గమ్మ సమ్మయ్య, పెనాల సమ్మయ్య, వెన్న కోటేశ్వరరావు, సాయం సాంబయ్య, దుర్గం మల్లికార్జున్, యువజన కమిటీ అధ్యక్షులు ఉప్పు శివకుమార్ (సునీల్), రాచర్ల సాయి, ఉప్పు సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌ను ఆదరించినందుకు కృతజ్ఞతలు

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే): సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు జగ్గారెడ్డి, నిర్మలారెడ్డి దంపతులు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి వున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. ఇంతటి విజయాన్ని అందించిన ఈ రెండు మున్సిపాలిటీల ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రకటించారు.



## నాగారం గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన నాగారం సర్పంచ్ వీరేశం ఉప సర్పంచ్ మీసాల నర్సింలు

నర్సాపూర్ ( వాయిస్ టుడే): హత్నూర మండల పరిధిలోని నాగారం గ్రామంలో శుక్రవారం నాడు డ్వాక్రా భవన నిర్మాణానికి నాగారం సర్పంచ్ వీరేశం ఉప సర్పంచ్ మీసాల నర్సింలు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్రా మహిళలకు భవనం లేక ఇబ్బంది పడుతున్న నందున వారికి డ్వాక్రా సమైక్య భవనా నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు గ్రామ పెద్దలు డాక్రా సంఘాల మహిళలు అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ నాలుగవ వార్డు కౌన్సిలర్‌గా పెండెం శ్రీనివాస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ నాల్గవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెండెం శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు కాలనీ ప్రజలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ప్రజలకు హామీ ఇచ్చారు అదేవిధంగా ఎన్నికల ప్రచారం లో ఇచ్చినటువంటి హామీని నెరవేరుస్తానని ఆయన తెలిపారు.

## నిర్మల్ లో కాంగ్రెస్ విజయం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా లో కేంద్రంలో కాంగ్రెస్ గెలిచింది ఇక్కడ మొత్తం 42 వార్లకు గాను 25 వార్డులు కాంగ్రెస్ గెలిచింది 14 వార్డులు బిజెపి ఎంఐఎం రెండు బిఆర్ఎస్ ఒకటి నిలిచింది మ్యాజిక్ ఫిగర్ తాగడంతో కాంగ్రెస్ పీఠం దక్కించుకుంది దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు ఇక్కడ బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఎంత ప్రచారం చేసినా ఆ పార్టీ ని గెలిపించకపోవడం స్థానికంగా జోరుగా చర్చ సాగుతుంది.

# తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశాం..





**కాంగ్రెస్,బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు**

**మోదీపై నమ్మకంతో గెలిపించిన కరీంనగర్ ప్రజలకు శిరస్సు వంచి వందనం చేస్తున్నా**

**అవినీతి,అక్రమాలకు తావులేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేసి చూపిస్తాం**

**ప్రజల వద్దకే పాలనను తీసుకెళతా**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

**బీజేపీ విజయంతో కరీంనగర్ అంతటా కాషాయ శ్రేణుల సంబురాలు**

**బండి సంజయ్ ను భుజంపై ఎత్తుకుని ఊరేగించిన కాషాయ దళం**

కరీంనగర్,ఫిబ్రవరి 13(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం నాకు పట్టలేని సంతోషం ఉంది అని బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు,ఓటు వేసిన ప్రజలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.కాంగ్రెస్, బీఆర్ఎస్,ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది.ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు,నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది. పాచిక పారలేదు.అయినా సీఎం రేవంత్ రెడ్డి, ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు.తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు సృష్టించాం.అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ తీర్పు స్ఫూర్తితో భాజాప్త చెబుతున్నా హైదరాబాద్ పై కాషాయ జెండా ఎగరేయబోతున్నాం. అని చెప్పారు.ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేసి ఒక ముక్క ఒవైసీకి రాసిచ్చారు.అదే రేవంత్ రెడ్డి పాలిట మరణ శాసనం కాబోతోంది. హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం.ఈ అద్భుత అవకాశాన్ని మాకు అందించి మోదీ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా.ఈ సంతోషం పట్టలేనిది. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కలిసికట్టుగా పనిచేశాం.జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో మోదీగారి పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాం.బండి సంజయ్ హిందుత్వమే మాట్లాడతారు. అభివృద్ధి మాట్లాడరు. కరీంనగర్ కు నయాపైసా కూడా తేలేదంటూ పిచ్చి కూతలు కూసిన వాళ్లకు చెంప పెట్టు తీర్పు ఇచ్చారు. కర్రు కాల్చి వాతపెట్టారు.కరీంనగర్ ప్రజలను ఆదుకునేది,అభివృద్ధి చేసేది మోదీ ప్రభుత్వమేనని నమ్మి ఆదరించారు.5 ఏళ్లలో కరీంనగర్ అభివృద్ధి ఏ విధంగా చేస్తామో చేతల్లో చూపిస్తాం.కరీంనగర్ అభివృద్ధికి రూ.1500 కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నయాపైసా ఇయ్యలేదు. ప్రజలు బేరీజు వేసి ఆశీర్వదించారు. నేను ఒక సామాన్య కార్యకర్తను. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన.రెండుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన.రెండుసార్లు ఎంపీగా గెలిచిన. బీజేపీ నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారు. కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించింది. ఈరోజు నాకు పట్టలేని సంతోషం ఉంది. కాంగ్రెస్,బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై ఎన్నో కుట్రలు చేసింది. ఓటుకు రూ.7 వేలు ఇచ్చాయి. చివరకు బీజేపీ అభ్యర్థులకు, నాయకులను ప్రలోభ పెట్టేదుకు అనేక కుట్రలు చేసింది.పాచిక పారలేదు. అయినా సీఎం రేవంత్ రెడ్డి,ఆయన బడే భాయ్ ఎంఐఎం ఓవైసీ బ్రదర్స్ ను పిలిచి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా ప్రజలు నమ్మ లేదు.కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు.నరేంద్రమోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. ఇప్పుడు 30 సీట్లు గెలిచినం. కొన్ని కారణాలవల్ల మరో 3గురికి సీట్లు ఇవ్వలేకపోయినా కాషాయ జెండా కప్పుకుని తిరిగి గెలిచారు. మరో 3 గురు ఇండిపెండెంట్లు వస్తున్నారు.అందరూ షాక్ తినేలా ఇతర పార్టీల్లో గెలిచిన అభ్యర్థులు కూడా బీజేపీలోకి రాబోతున్నరు.మాజీ మేయర్ సునీల్ రావు కు ఫోన్ చేసి బీజేపీకి మద్దతిస్తామని స్వచ్ఛందంగా చెబుతున్నారు.వారందరి సహకారం తీసుకుంటాం.అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతాం.కరీంనగర్ ఎంఐఎం కాంగ్రెస్ తో సంసారం చేస్తోంది.బీఆర్ఎస్ కు కన్ను కొట్టింది. ప్రజలు గమనించారు. గతంలో 7 సీట్లున్న ఎంఐఎంను 3 సీట్లకే పరిమితం చేశారు.ఎంఐఎం పార్టీ కార్యాలయ డివిజన్ లో ఆ పార్టీని బద్దలు కొట్టినం.ఎంఐఎంకు ఆదరణ ఉన్న కాశ్మీర్ గడ్డ వంటి ప్రాంతాల్లోనూ బీజేపీ సత్తా చాటాం. గతంలో ఎంఐఎం అరాచకాలు చాలా చేసింది.బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసింది.వాళ్ల షాపులను, ఇండ్లను ధ్వంసం చేసినా భయపడలేదు. ధైర్యంగా వాళ్లు పోరాడారు. ఇయాళ వారి పోరాటాలు, త్యాగాలు ఫలించాయి.మొత్తం 66 డివిజన్లలో సర్వే చేసి 56 మందికి కట్టర్ బీజేపీ కార్యకర్తలకే సీట్లు ఇచ్చినం.ఇయాళ 33 మంది గెలిచారు.100 ఓట్లలోపు తేడాతో మరో 10 మంది బీజేపీ అభ్యర్థులు ఓడిపోయారు.భాజాప్త చెబుతున్నాం. బరాబర్ గెలిచినం. ఇదంతా ప్రజల ఆశీర్వాదం.ప్రజలకు మోదీపట్ల ఉన్న ప్రేమ, విశ్వాసమే కారణం.కరీంనగర్ స్ఫూర్తితో జీహెచ్ఎంసీపైనా కాషాయ జెండాను ఎగిరేస్తాం. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు.కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది.సవాల్ చేసి చెబుతున్నాం.బాజాప్తా చెబుతున్నం. హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం.కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం.కష్టపడి పనిచేసిన బీజేపీ కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్.బీజేపీ అభ్యర్థులను ఆదరించిన కరీంనగర్ ప్రజలకు హ్యాట్సాఫ్.నేను మహాశక్తి అమ్మవారిని నమ్ముకున్న. సేవ చేసే అవకాశం కల్పించాలనమొక్కుకున్నా. ఆ తల్లి ఆశీర్వాదం ఈ గెలుపుకు ప్రధాన కారణం.అమ్మవారి దయతో అవినీతి,అక్రమాలకు తావు లేకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తాం.కరీంనగర్ కార్పొరేషన్ ను ప్రక్షాళన చేస్తాం.ప్రజల వద్దకే పాలనను తీసుకెళతాం.పార్టీని నమ్ముకుని,చెప్పిన మాట విని నామినేషన్లను ఉపసంహరించుకుని పనిచేసిన బీజేపీ నాయకులకు భవిష్యత్తులో మంచి అవకాశాలిస్తాం అన్నారు.

కొంత సమాచారం జోడించి పంపండి

# రామగుండంలో హస్తం విజయం!

పెద్దపల్లి జిల్లా: ఫిబ్రవరి. 13 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ 60 జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో విజయం సాధించింది. డివిజన్లకు గాను 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడిపెల్లి విజయ.

1వ డివిజన్ – మడిపెల్లి విజయ(కాంగ్రెస్) ఏకగ్రీవం.
2వ డివిజన్ – వెంగల బాపు ( కాంగ్రెస్ పార్టీ)
3వ డివిజన్ – వడ్లూరి రవి (AIFB)
4వ డివిజన్ – కంకణాల మౌనిక (కాంగ్రెస్ పార్టీ)
5వ డివిజన్ – మాటూరి సత్యప్రసాద్ (కాంగ్రెస్ పార్టీ).
6వ డివిజన్ – అవుల శ్యామమణి (బీఆర్ఎస్)
7వ డివిజన్ – వేగోలపు రమాదేవి– (కాంగ్రెస్ పార్టీ)
8వ డివిజన్ – పుష్పలత (AIFB)
9వ డివిజన్ – తాళ్లపల్లి యుగేందర్, (కాంగ్రెస్ పార్టీ)
10వ డివిజన్ – అడ్డాల గట్టయ్య (బీఆర్ఎస్).
11వ డివిజన్ – కారెంగుల రమ్య (AIFB)
12వ డివిజన్ – షేక్ బాబుమీయా(కాంగ్రెస్ పార్టీ)
13వ డివిజన్ – చుక్కల లావణ్య ( కాంగ్రెస్ పార్టీ).
14వ డివిజన్ – బాదావత్ శంకర్ నాయక్(కాంగ్రెస్)
15వ డివిజన్ – బుర్ర శశికళ ( బీఆర్ఎస్).
16వ డివిజన్ – మందల రమ ( బీఆర్ఎస్).
17వ డివిజన్ – అనుము స్వరూప ( కాంగ్రెస్ పార్టీ).
18వ డివిజన్ – దేవనపల్లి చక్రపాణి ( కాంగ్రెస్ పార్టీ)
19వ డివిజన్ – మారెల్లి సుశీల ( కాంగ్రెస్ పార్టీ).
20వ డివిజన్ – తాళ్ల చిన్న రాజయ్య (బీఆర్ఎస్)
21వ డివిజన్ – కందుల స్వరూప ( కాంగ్రెస్ పార్టీ)
22వ డివిజన్ – కన్నూరి భాగ్య లక్ష్మి (కాంగ్రెస్ పార్టీ).
23వ డివిజన్ – బెంద్రం సునీత (కాంగ్రెస్ పార్టీ)
24వ డివిజన్ – కొలని కవిత ( కాంగ్రెస్ పార్టీ).
25వ డివిజన్ – సిరిశెట్టి సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).



26వ డివిజన్ – బాదావత్ నర్సమ్మ(బీఆర్ఎస్).
27వ డివిజన్ – అయేషాఖానం(స్వతంత్ర)
28వ డివిజన్ – దారంగుల కుమార్ (బీఆర్ఎస్)
29వ డివిజన్ – నిమ్మరాజుల రజని(బీఆర్ఎస్)
30వ డివిజన్ – ఇసంపల్లి అంజయ్య(కాంగ్రెస్ పార్టీ).
31వ డివిజన్ – షాహేదా ( కాంగ్రెస్ పార్టీ).
32వ డివిజన్ – తోట మమత(బిజెపి)
33వ డివిజన్ – మేరుగు భూలక్ష్మి( కాంగ్రెస్ పార్టీ).
34వ డివిజన్ – స్వప్న ప్రియ ( కాంగ్రెస్ పార్టీ).
35వ డివిజన్ – జంగపల్లి రమాదేవి ( కాంగ్రెస్ పార్టీ).
36వ డివిజన్ – కలువల పద్మావతి (కాంగ్రెస్ పార్టీ).
37వ డివిజన్ – ఫజల్ (కాంగ్రెస్ పార్టీ)
38వ డివిజన్ – నెలకంటి రాము(కాంగ్రెస్ పార్టీ)
39వ డివిజన్ – తిప్పారపు మానస– (కాంగ్రెస్ పార్టీ).
40వ డివిజన్ – కంజాపురం జయప్రద (బీఆర్ఎస్).
41వ డివిజన్ – మార్కపురి సూర్య (సీపీఐ).
42వ డివిజన్ – పాతపెల్లి కావ్య(కాంగ్రెస్ పార్టీ)
43వ డివిజన్ – దొంత శ్రీనివాస్ ( కాంగ్రెస్ పార్టీ).
44వ డివిజన్ – కాత్రావుల దాడి రాజు (AIFB)
45వ డివిజన్ – కౌంటం సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).
46వ డివిజన్ – మహంకాళి స్వామి(కాంగ్రెస్ పార్టీ)
47వ డివిజన్ – దాసరి సాంబమూర్తి ( కాంగ్రెస్ పార్టీ).
48వ డివిజన్ – రేణికుంట్ల నిర్మల– తిరుపతి(కాంగ్రెస్)
49వ డివిజన్ – సాగి సంతోష్ కుమార్( కాంగ్రెస్ పార్టీ)
50వ డివిజన్ – ధూళికట్ట సతీష్(కాంగ్రెస్ పార్టీ).
51వ డివిజన్ – అకారపు రేఖ ( బీఆర్ఎస్)
52వ డివిజన్ – చిదురాల నాగరాజు ( AIFB)
53వ డివిజన్ – గట్ల రమేష్ (కాంగ్రెస్ పార్టీ)
54వ డివిజన్ – ముస్తఫా (కాంగ్రెస్ పార్టీ)
55వ డివిజన్ – కర్క పద్మజ( బీఆర్ఎస్).
56వ డివిజన్ – కొమ్మ స్వప్న ( కాంగ్రెస్ పార్టీ)
57వ డివిజన్ – పాతపెల్లి ఎల్లయ్య( కాంగ్రెస్ పార్టీ)
58వ డివిజన్ – మేకల సమ్మయ్య( బీఆర్ఎస్).
59వ డివిజన్ – బాలసాని తిరుపతి గౌడ్ (AIFB)
60వ డివిజన్– మేకల శారద( బీఆర్ఎస్).

# హుజూర్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**28 వార్డులకు గాను 19 వార్డులలో విజయం**

**నాలుగు వార్డులలో బిఆర్ఎస్, మూడు వార్డులలో స్వతంత్రులు**

**చెరొక వార్డు గెలుచుకున్న సిపిఐ (ఎం), సిపిఐలు**




హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ న గర్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. శుక్రవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో మున్సిపల్ అత్యధిక కౌన్సిలర్ అభ్యర్థులను గెలుపొంది ఆ పార్టీ తన సత్తా చాటుకుంది. పట్టణంలో 28 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 19, బిఆర్ఎస్ పార్టీ 4, సీపీఐఎం ఒకటి, సిపిఐ ఒకటి, స్వతంత్రులు 3 గెలుపొందారు. అయావార్డులలో గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసులు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కాగా వివిధ వార్డులో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1 వార్డ్: మోదాల కామేశ్వరి సైదులు (కాంగ్రెస్)
2.వార్డ్: కోడి జ్యోతి ఉపేందర్ (కాంగ్రెస్)
3 వార్డ్: సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ (కాంగ్రెస్)
4.వార్డ్: దొంతిరెడ్డి పద్మారెడ్డి (కాంగ్రెస్)
5 వార్డ్: ఎరగాని సుష్మా మురళీ (కాంగ్రెస్)
6వార్డ్: శీలం నాగమణి శ్రీనివాస్ ( సిపిఎం)
7.వార్డ్: వల్లేపు నాగరాజు (బిఆర్ఎస్)
8.వార్డ్: కోల ఉదయ బాను (కాంగ్రెస్)
9.వార్డ్: బొల్లెద్దు దనమ్మ (కాంగ్రెస్)
10 వార్డ్:. చెన్నగాని సైదులు( సిపిఐ)
11 వార్డ్:. పులిచింతల వెంకటరెడ్డి (కాంగ్రెస్)
12. వార్డ్: అమరారపు ప్రవీణ్ (స్వతంత్ర )
13. వార్డ్: చిన్నపంగు సావిత్రి (కాంగ్రెస్)
14. వార్డ్: దగ్గుపాటి కవిత బాబురావు (స్వతంత్ర)
15 వార్డ్:. నల్లగొండ సుజాత చంటి (బిఆర్ఎస్)
16. వాట్: చిట్టిపోతుల భద్రమ్మ (బిఆర్ఎస్)
17. వార్డ్: బెల్లంకొండ సంధ్య అమర్ (బిఆర్ఎస్)
18. వార్డ్: జక్కుల మల్లయ్య (కాంగ్రెస్)
19 వార్డ్:. వల్లపుదాసు కృష్ణ (స్వతంత్ర)
20. వార్డ్: దొంతగాని శ్రీనివాస్ గౌడ్ (కాంగ్రెస్)
21. వార్డ్: తన్నీరు మల్లికార్జున్ రావు (కాంగ్రెస్)
22. వాట్: అమరబోయిన ఊహ సతీష్ (కాంగ్రెస్)
23. వార్డ్: అట్లూరి మంజుల హరిబాబు (కాంగ్రెస్)
24. వార్డ్: యడ్ల విజయ్ (కాంగ్రెస్)
25. వార్డ్: కోతి సంపత్ రెడ్డి (కాంగ్రెస్)
26. వార్డ్: బెల్లంకొండ లలితా శ్రీనివాస్(కాంగ్రెస్)
27 వార్డ్:. తండు.ప్రసాద్ గౌడ్ (కాంగ్రెస్)
28. వార్డ్: నందిగామ శ్రీనివాస్ (కాంగ్రెస్)

## ఇంద్రన్న జిల్లాలో వికసించిన కమలం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13: నిర్మల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎదురు దెబ్బ తగిలింది ఆయన ప్రాతినిధ్యం వహించిన పదో వార్డు గుల్లపేటలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు సుధాకర్ పై బిజెపి అభ్యర్థి మనీషా లక్ష్మి కొంత 25 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ ఇప్పించిన సుధాకర్ ఓటమి తప్పలేదు.

## ఖానాపూర్‌లో హంగు చైర్మన్ పీఠంపై ఉత్కంఠ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు కాంగ్రెస్ మూడు బీజేపీ 4 బిఆర్ఎస్ 4 వార్డుల్లో విజయం సాధించడం ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా గెలుపొందారు దీంతో చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందని దానిపై ఉత్కంఠ నెలకొంది నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన సాహిదా బేగం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## అభివృద్ధికి పట్టం కట్టిన మక్తల్ ప్రజలు..

**మున్సిపాలిటీ విజయంతో మరింత బాధ్యత పెరిగింది: మంత్రి వాకిటి శ్రీహరి**

మక్తల్ ఫిబ్రవరి13 వాయిస్ టుడే ప్రతినిధి: మున్సిపాలిటీ ఎన్నికల్లో మక్తల్ మున్సిపాలిటీ తో పాటు అమర్ చింత ఆత్మకూరు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయానికి తోడ్పాటు అందించిన ప్రజలకు రుణపడి ఉంటామని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. నియోజవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా వాటిని నమ్మలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మక్తల్ లో కూడా కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించారని అన్నారు. మొత్తం మున్సిపాలిటీ ఎన్నికల్లో 15 వార్డులో గాను 12 వార్డులు కాంగ్రెస్ గెలుచుకుందని బిజెపి కేవలం మూడింటిలో మాత్రమే విజయం సాధించిందని, టిఆర్ఎస్ పార్టీ ఖాతా తీరలేకపోయిందని అన్నారు. ఆత్మకూరులో సైతం పూర్తి మెజార్టీ అందించారని తెలిపారు. తను ఇంచార్జిగా ఉన్న నాగర్ కర్నూల్ జిల్లాలో సైతం 17 మున్సిపాలిటీలకు గాను 14 మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి చంద్రకాంత్ గౌడ్ గణేష్ కుమార్ రవికుమార్ కొల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల కౌన్సిలర్ సూరజ్ నాయక్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ మున్సిపాలిటీలో వెలువడిన ఫలితాల్లో 26 ఏళ్లకే సూచనలు కౌన్సిలర్ అయ్యారు బిజెపి మద్దతుతో 15వ వార్డు కౌన్సిలర్ గా బరిలో దిగిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థి పై 570 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు భవిష్యత్తులో మంచి నాయకుడిగా ఎదిగి పట్టణ అభివృద్ధికి సహకరించాలని నాయకులు వార్డు సభ్యులు తదితరులు తెలియజేశారు.

## జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ చైర్మన్ పీఠంపై ఉత్కంఠ

ఝరాసంగం (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. మొత్తం 37 వార్డుల ఫలితాలు వెలువడగా, ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోవడంతో మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి ఏర్పడింది. వార్డుల వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి: బీఆర్ఎస్ 15 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3, ఎంఐఎం 2, స్వతంత్రులు 3 స్థానాల్లో విజయం సాధించారు. ఈ ఫలితాల నేపథ్యంలో చైర్మన్ పదవి ఎవరి ఖాతాలో చేరుతుందన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చలు హాట్‌టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా స్వతంత్రుల మద్దతు ఏ దిశగా వెళుతుందనే అంశం చైర్మన్ ఎంపికలో కీలక పాత్ర పోషించనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




## రాయకోడ్ పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ డే వేడుకలు

ఝరాసంగం ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : సంగారెడ్డి జిల్లా రాయకోడ్ ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో ఇంగ్లీష్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరభద్రప్ప విద్యార్థులను అభినందిస్తూ, ఇంగ్లీష్ భాష ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచ పోటీలో నిలవాలంటే ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమని, ప్రతిరోజూ మాట్లాడే సాధన చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రసంగాలు, పద్యాలు, కథలు, పాటలతో ఆకట్టుకున్నారు. ఇంగ్లీష్ భాషపై ఆసక్తి పెంపొందించడం, మాట్లాడే నైపుణ్యాలు వికసించడం లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# నందికొండలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయోత్సవ సంబరాలు

**విజేతలకు బ్రహ్మరథం పట్టిన ఓటర్లు**

**బాణసంచా డోలు బాజాలతో మిన్నంటిన సంబరాలు**





నాగార్జున సాగర్ ఫిబ్రవరి 13 వాయిస్ టుడే: నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది మొత్తం 12 వార్డుల్లోనూ అభ్యర్థులు తమ గెలుపును కార్యకర్తలు,ప్రజల మధ్య ఘనంగా జరుపుకున్నారు ఫలితాలు వెలువడగానే అభ్యర్థుల అనుచరులు బాణసంచా కాలుస్తూ,మిఠాయిలు పంచుతూ సంబరం చేసుకున్నారు,నందికొండ పట్టణంలో 1వ వార్డు విజేత యాకిడి నాగ మల్లేశ్వరి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికారు హస్తం నినాదాలతో వార్డు మారుమోగింది,2వ వార్డు నటువ నరేందర్ విజయం సాధించడంతో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించింది కార్యకర్తలు ఒకరికొకరు సంబరాలు చేసుకున్నారు. 3వ వార్డు గూడపర్తి రాజా ప్రసాద్ గెలుపును పురస్కరించుకొని వార్డులో డప్పు వాయిద్యాల మధ్య భారీ ఊరేగింపు సాగింది,సందర్భంగా రాజా ప్రసాద్ మాట్లాడుతూ ఈ విజయం నాది కాదు,3వ వార్డు ప్రజలది.సామాన్యుడి గొంతుకగా నన్ను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత, అంకితభావంతో 3వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని అన్నారు,4వ వార్డు మంద గౌతమి గెలుపుతో మహిళా ఓటర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి,ఇంటింటికీ తిరుగుతూ ఆమె ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.5వ వార్డు సీనియర్ నాయకులు పాయర్డు బాబు రావు విజయం సాధించడంతో అనుచరులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.6వ వార్డు అంగోతు చందులాల్ భారీ మెజారిటీతో గెలవడంతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో వార్డులో సందడి నెలకొంది,7వ వార్డు మైలపల్లి జానకి తన విజయాన్ని ఓటర్లకు అంకితం చేస్తూ వార్డులో పర్యటించారు,ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు.8వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నకిరేకంటి రమణ గెలుపుతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు.9వ వార్డు ఇర్ల రామకృష్ణ గెలుపు వార్త వినగానే కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ,డప్పు చప్పుళ్లతో హోరెత్తించారు.10వ వార్డు యువనేత వి. వినిషా విజయం సాధించడంతో వార్డులో నూతనోత్సాహం కనిపించింది భారీ ర్యాలీతో ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. 11వ వార్డు పగడాల నాగరాజు తన మద్దతుదారులతో కలిసి వార్డులో భారీ ఊరేగింపు నిర్వహించారు అడుగడుగునా ప్రజలు ఆయనకు నీరాజనాలు పట్టారు. 12వ వార్డు స్వర్ణ మానస గెలుపుతో మున్సిపాలిటీలో బాణసంచా వెలుగులతో వార్డు జిగేల్మంది,ఈ సందర్భంగా విజయ సంబరాల్లో పాల్గొన్న అభ్యర్థులు తమపై నమ్మకంతో పార్టీ బీఫామ్ ఇచ్చినా మాజీ మంత్రి,సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు, అలాగే తమపై నమ్మకం ఉంచి గెలిపించిన నందికొండ ప్రజల రుణం తీర్చుకుంటా మనరు వార్డులను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ విజయ యాత్రలతో నందికొండ మున్సిపాలిటీ లో రాజకీయ సందడితో నిండిపోయింది,ఈ విజయాత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం

నాగార్జునసాగర్ ఫిబ్రవరి 13 వాయిస్ టుడే : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది శుక్రవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధికారికంగా ఫలితాలను ప్రకటించారు, మున్సిపాలిటీ లోని 12 వార్డులకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపాలిటీకే విజేతలుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిలిచారు,కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం విజేతలుగా నిలిచిన అభ్యర్థులకు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు,

వార్డుల వారీగా విజేతల వివరాలు 1వ వార్డు యాకిడి నాగ మల్లేశ్వరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 225 ఓట్ల మెజార్టీ,2వ వార్డు నటువ నరేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 71 ఓట్ల మెజార్టీ,3వ వార్డు గూడపర్తి రాజా ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 314 ఓట్లు మెజారిటీ,4వ వార్డు మంద గౌతమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 256 ఓట్ల మెజారిటీ,5వ వార్డు పాయర్డు బాబు రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 359 ఓట్ల మెజారిటీ,6వ వార్డు అంగోతు చందులాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 247 ఓట్ల మెజారిటీ,7వ వార్డు మైలపల్లి జానకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 342 ఓట్ల మెజారిటీ, 8వ వార్డు నకిరేకంటి రమణ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 129 ఓట్ల మెజారిటీ,9వ వార్డు ఇర్ల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 399 ఓట్ల మెజారిటీ,10వ వార్డు వి.వినిషా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 361 ఓట్ల మెజారిటీ,11వ వార్డు పగడాల నాగరాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 295 ఓట్ల మెజారిటీ 12వ వార్డు స్వర్ణ మానస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 324 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లు భారీగా గెలవడంతో మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు,ఫలితాలు వెల్లడైన వెంటనే అభ్యర్థుల మద్దతుదారులు టపాసులు పేలుస్తూ,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు, 9వ వార్డులో ఇర్ల రామకృష్ణ 399,10వ వార్డులో వి.వినిషా 361,ఓట్లతో భారీ మెజారిటీలతో గెలుపొంది ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



## రేవంత్ రెడ్డి పనితీరుకు ప్రజలు పట్టం

**నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత**

నల్గొండ ఫిబ్రవరి 13(వాయిస్ టుడే ) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో అమలు అవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు జనమోదం లభించింధని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత అన్నారు. శుక్రవారం నాడు నల్గొండ జిల్లాలో వెలుడైన మున్సిపల్ కార్పొరేషన్ ఫలితాలపై ఆయన నివాసంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకుపోతున్న వారి నాయకత్వానికి ప్రజామోదం లభించిందన్నారు. రాష్ట్రాన్ని 10 సంవత్సరాలుగా పాలించిన ఖజ= కుటుంబ దోపిడీ, బిజెపి కేంద్ర నాయకత్వం తెలంగాణపై వివక్షతకు తగిన బుద్ధి చెప్పారన్నారు . ప్రజా పాలనలో అమలు అవుతున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మా ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పట్టణాల అభివృద్ధి కోసం 17500 కోట్లు లాంటి ఆరు గ్యారెంటీలు, ప్రతిఫలం నేటి మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి దోహదపడ్డాయని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2029 లో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తిరిగి ముఖ్యమంత్రిగా రెండోసారి రేవంత్ రెడ్డి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీజ లకు 42% రిజర్వేషన్ బిల్లు అడ్డుకున్న బీజేపీ బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పారన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి తెరవెనుక సహకరించుకొని కాంగ్రెస్ ఓడించాలని కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లాపెల్లి పరమేష్, ఎండి ముంతాజ్ అలీ,రాంబాబు నాయుడు,చింతమల్ల వెంకటయ్య, రేవిందర్ రెడ్డి,పగిళ్ల రాజు, గౌతమ్ పాల్గొనారు.



## శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి 51 రోజుల ఆలయ హుండీ లెక్కింపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి 51 రోజుల ఆలయ హుండీ లెక్కింపు ఆదాయం వెల్లడించిన అధికారులు. అరవై ఎనిమిది లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే (68,35,880/-) మిశ్రమ బంగారం 71 గ్రాములు, మిశ్రమ వెండి 01కి 500గ్రాలు, విదేశీ కరెన్సీ 30 అశీం నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి అంజని దేవి, గంగా శ్రీనివాస్ సహాయ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కార్యనిర్వహణాధికారి, దేవస్థాన పర్యవేక్షకులు శివరాజ్, దేవస్థాన పరిపాలనా సిబ్బంది, TGB బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హోం గార్డ్స్ వాగ్దేవి సొసైటి సభ్యులు మరియు లలిత సేవ ట్రస్టు, కోరుట్ల వార్లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## బైంసాలో హంగ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ జిల్లా బైంసా మున్సిపాలిటీలో హంగు ఏర్పడింది ఇక్కడ మొత్తం 26 వార్డులకు గాను 12 ఇండిపెండెంట్ 7 బిజెపి 6 కాంగ్రెస్ ఒకటి గెలిచాయి మ్యాజిక్ ఫిగర్ సంఖ్య 14 ఎవరు సాధించకపోవడంతో ఏర్పడింది ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు కీలకం కానున్నారు వీరిలో ఇద్దరు ఎంఐఎం కు మద్దతు తెలిపితే ఆ పార్టీ వైద్య చైర్మన్ పీఠం కైవసం చేసుకుని అవకాశం ఉంది దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## 13వ వార్డులో బిజెపి అభ్యర్థి ఘన విజయం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 13 : నిర్మల్ మున్సిపాలిటీలో 13వ వార్డులో బిజెపి అభ్యర్థి రమా తన సమీప అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ పై ఒక 122 ఓట్ల తేడాతో గెలుపొందారు ఈ గెలుపుతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది తనను గెలిపించిన వార్డు ప్రజలకు రమ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడబిడ్డలకు 'మేనమామ' భరోసా




ఝరాసంగం ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే) : ఝరాసంగం, మండలం సిద్ధాపూర్ ఒక ఊరికి సర్పంచ్ అంటే కేవలం పాలనాధికారి మాత్రమే కాదు; ఆ ఊరి కష్టసుఖాల్లో పాలుపంచుకునే కుటుంబ సభ్యుడని నిరూపిస్తున్నారు సంగారెడ్డి జిల్లా సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ షరీఫ్.

**ఆడబిడ్డల పెళ్లికి అండగా...**

సాధారణంగా మధ్యతరగతి, పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి పెద్ద భారం అవుతోంది. అలాంటి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు చూసి చలించిన సర్పంచ్ షరీఫ్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సిద్ధాపూర్ గ్రామంలో వివాహం చేసుకునే ప్రతి ఆడబిడ్డకు రూ. 21,116 (లేదా రూ. 21,000) ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించి, ఆ మాటను నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు.

**మాట తప్పని నైజం**

ఇటీవల గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకకు సర్పంచ్ షరీఫ్ స్వయంగా హాజరయ్యారు. కేవలం అతిథిగా కాకుండా, నూతన వధూవరులను ఆశీర్వదించి, తాను ప్రకటించిన విధంగా ఆర్థిక సాయాన్ని వారి చేతుల్లో అందజేశారు. ఈ నగదు పెళ్లి ఖర్చులకు కొంతమేర సహాయపడాలని ఆయన ఆకాంక్షించారు.

"మా ఊరి ఆడబిడ్డలు నా సొంత చెల్లెళ్లలాంటి వారు. వారి పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదు. ఒక మేనమామగా వారికి అండగా నిలబడటం నా లక్ష్యం."

**– మహమ్మద్ షరీఫ్, సర్పంచ్, సిద్ధాపూర్**

ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం సర్వసాధారణం. కానీ గెలిచాక మాట నిలబెట్టి, సొంత నిధులతో గ్రామ ప్రజలకు అండగా నిలబడటం మాత్రం అరుదు. సర్పంచ్ షరీఫ్ చేస్తున్న సేవను చూసి సిద్ధాపూర్ గ్రామస్థులే కాకుండా, పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "ఇలాంటి నాయకులు ఉంటే గ్రామం రామరాజ్యం అవుతుంది" అని స్థానిక నాయకులు కొనియాడుతున్నారు.



## కర్ల రాజేష్ మృతికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలి

**రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కూరపాటి సునీల్**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కూరపాటి సునీల్ ,పైడి కత్తుల శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసుకు సంబంధం లేని నిరుపేద కుటుంబానికి చెందిన కర్ల రాజేష్ ను అరెస్టు చేసి లాకప్ లో చిత్రహింసలకు గురి చేసి ఆయన మరణానికి కారుకులైన పోలీసులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా మేళ్లచేర్వు మండలం వేపల మాదారం గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కోటా నరేష్ , ఉపాధ్యక్షుడిగా రెడపంగు వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా కుక్కల కొండ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దలు యువకులు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శిబిరానికి.. కాంగ్రెస్ అభ్యర్థుల తరలింపు

కల్లూరు: కల్లూరు పురపాలకంలో గెలుపొందిన 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, పార్టీలో చేరిన రెబల్ అభ్యర్థితో కలసి 13 మందిని హైదరాబాద్ క్యాంపునకు కాంగ్రెస్ నాయకులు ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో తరలిస్తున్నారు. సోమవారం నిర్వహించే పురపాలక సంఘం ఛైర్మన్ ఎన్నిక వరకు వీరు క్యాంపులోనే ఉంటారని సమాచారం. వీరిలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 7వ వార్డు విజేత ధరావత్ మోహన్, 6వ వార్డు బానోత్ మారోని, 4వ వార్డు భూక్యా రాంబాయిల్లో ఒకరికి ఛైర్మన్/ఛైర్‌పర్సన్ పీఠం దక్కనుంది. వైస్ ఛైర్మన్ పీఠంపై పలువురి దృష్టి ఉంది. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బాగం నీరజాదేవి, పసుమర్తి చంద్రరావు, కీసర శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## చెల్లని ఓట్లు 111.. నోటాకు 27

ములుగు : మున్సిపాలిటీకి మొదటిసారి జరిగిన ఎన్నికల్లో చెల్లని ఓట్లు 111 నమోదయ్యాయి. కొందరు బ్యాలెట్ పేపర్‌లో ఇద్దరు అభ్యర్థుల గుర్తులపై ఓటు వేయగా.. మరికొందరు ఇద్దరు అభ్యర్థుల మధ్య గీతపై స్వస్తిక్ ముద్ర వేశారు. ఇంకొందరు అసలు ఎవరికీ ఓటు వేయకుండా ఖాళీ బ్యాలెట్‌పత్రాన్ని వేశారు. వాటిని చెల్లని ఓట్లుగా పోలింగ్ అధికారులు పరిగణించారు. 10వ వార్డులో అత్యధికంగా 16, 12 వార్డులో 11, రెండో వార్డులో 10, 3వ వార్డులో 10 చెల్లని ఓట్లు నమోదయ్యాయి. 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పోడాల ఓం ప్రకాష్ 4 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా.. ఆ వార్డులో ఆరు చెల్లని ఓట్లు పడ్డాయి. అలాగే నోటాకు 27 ఓట్లు పడ్డాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులెవరూ నచ్చని పరిస్థితుల్లో నోటా ఓటుతో ఓటరు తన అభిప్రాయం తెలియజేసేందుకు ఈ అవకాశం కల్పించిన విషయం విధితమే. అత్యధికంగా 3వ వార్డుల్లో నోటాకు 4 ఓట్లు నమోదయ్యాయి.

# హుస్నాబాద్‌లో హస్తం సునామి

**20 వార్డులగాను**
**16 వార్డులు గెలిచిన కాంగ్రెస్ పార్టీ**

**నాలుగు వార్డులు బిఆర్ఎస్ కైవసం**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 13 : హుస్నాబాద్ పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి లేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో పట్టణ ఓటర్లు హస్తం పార్టీకి పట్టం కట్టారు, మొత్తం 20 వార్డులకు గాను కాంగ్రెస్ ఏకంగా 16 వార్డులను కైవసం చేసుకుని మునిసిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ కేవలం నాలుగు స్థానాలకు పరిమితం కాగా బిజెపి ఖాతా తెరవ లేకపోయింది.

**వార్డుల వారీగా ఫలితాలు అభ్యర్థుల వివరాలు**

ఎన్నికల ఫలితం ఆరంభం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన ఆదిత్యతను కనబరిచారు, ఒకటో వార్డులో అనుష (148) మెజారిటీతో బోణి కొట్టగా రెండో వార్డు బూరుగులత (313)ఓట్ల భారీ మెజార్టీతో రికార్డు సృష్టించారు.మూడవ వార్డులో కొండా రజిత (40) మెజారిటీ నాలుగో వార్డులో పిల్లి తిరుపతి (313) మెజారిటీ విజయకేతనం ఎగురవేశారు. అదేవిధంగా ఐదో వార్డ్ లో బొల్లి శెట్టి రాజు ( 52 )మెజారిటీ ఆరవ వార్డులో భూక్యసంపత్ నాయక్ (84 ),మెజారిటీ ఏడో వార్డులో చిత్తారి పద్మ తమ ప్రత్యర్థి పై విజయం సాధించారు

**రెండో విడతలోనూ అదే పరంపరం**

మున్సిపల్ లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కడ వెనక్కి తగ్గలేదు 8వ వార్డులో కేశవేణి రజిత పదో వార్డులో సావుల మంజుల 11వ వార్డులో పూదరి వరప్రసాద్, 12వ వార్డులో కేశవని రమేష్ జయభేరి మోగించారు 14వ వార్డులో దండి లక్ష్మి తమ ప్రత్యర్థినిచిత్తుచేసి విజేతగా నిలిచారు.

**బిఆర్ఎస్ ఖాతాలో నాలుగు స్థానాలు**

కాంగ్రెస్ గాలిని తట్టుకొని టిఆర్ఎస్ అభ్యర్థులు నాలుగు చోట్ల విజయం సాధించారు తొమ్మిదో వార్డులో గడిపే సంపత్ 13వ వార్డులో బొల్లి శ్రీనివాస్ 17వ వార్డులో గాదే పాక రవి 18 వ వార్డులో వాల సుప్రజ విజయం సాధించి పార్టీ ఉనికిని చాటుకున్నారు.

చివరి రౌండ్‌లోను కాంగ్రెస్ తన పట్టణంలో 15వ వార్డులో ఆకుల రజిత 16వ వార్డులో వైద్యం కిరణ్ 19 వార్డులో బత్తుల స్వరూప మరియు 20వ వార్డులో గోపగోని శోభన్ ఘనవిజయం సాధించి కాంగ్రెస్ చైత్ర యాత్రను పూర్తి చేశారు. మున్సిపాలిటీ భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో పండుగ చేసుకున్నారు భానుచంచాలు కాలుస్తూ మిఠాయి పంచుకుంటూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ విజయం మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధికి నిదర్శనమని పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఫలితంపై ఉత్కంఠ.. ఉద్రిక్తత

వర్ధన్నపేట: వర్ధన్నపేట పుర ఎన్నికల ఫలితాలు ఉత్కంఠకు రేపాయి. మొత్తం 12 వార్డులకు భారాస 6, కాంగ్రెస్, 5, స్వతంత్ర అభ్యర్థి 1 వార్డుల్లో విజయం సాధించారు. ఛైర్మన్ పీఠం దక్కించుకోవడానికి ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లేని పరిస్థితి నెలకొంది. స్వతంత్ర అభ్యర్థి మద్దతు కీలకం కావడంతో అందరూ అటువైపు చూశారు. అప్పటికే స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ శిబిరంలో చేరినట్లు ప్రచారం జరిగింది. కౌంటింగ్ జరుగుతున్న తీరును ఎన్నికల పరిశీలకులు శివకుమార్, కలెక్టర్ సత్యశారద పరిశీలించారు.

అధికారులు నాలుగు టేబుళ్లు, మూడు రౌండ్లలో 12 వార్డుల ఫలితాలను ప్రకటించారు. ఉదయం 8 గంటలకు మొదటి రౌండ్‌లో 1, 4, 7, 10 వార్డుల లెక్కింపు ప్రారంభించారు. ఈ రౌండ్ కాంగ్రెస్ 2, భారాస 2 వార్డుల్లో విజయం సాధించాయి. రెండో రౌండ్ 2, 5, 8, 11 వార్డుల ఫలితాలు ఆలస్యమయ్యాయి. రెండు భారాస, స్వతంత్ర, కాంగ్రెస్ ఒక్కోస్థానంలో గెలిచాయి. 11వ వార్డులో కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగిన ఈగ దామోదర్ మొదటి నుంచి ఛైర్మన్ అభ్యర్థి అని ప్రచారం జరిగింది. ఆయన ఓటమి చెందినట్లు సమాచారం రావడంతో క్యాంపులో ఉన్న దామోదర్ హుటాహుటిన కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు నాలుగు సార్లు 11వ వార్డు ఓట్లను లెక్కించినా ఫలితం భారాసకు అనుకూలంగా వచ్చింది. మూడో రౌండ్ ఓట్ల లెక్కింపు ఆలస్యమైంది. చివరి రౌండ్ ఫలితాలు ఉత్కంఠ రేపాయి. 3, 6, 9, 12 వార్డుల లెక్కింపు చేపట్టగా రెండు భారాస, రెండు కాంగ్రెస్ గెలుచుకున్నట్లు అధికారులు తెలిపారు. 12వ వార్డు విషయంలో మొదట అధికారులు 7 ఓట్లతో భారాస అభ్యర్థి గెలిచినట్లు తెలిపి ఫలితం మాత్రం కాంగ్రెస్‌కి అనుకూలంగా ఇచ్చారని భారాస ఏజెంట్లు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం సమీపంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఎన్నికల అధికారులు, కలెక్టర్ స్పందించి వెంటనే రీకౌంటింగ్ చేపట్టాలన్నారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య చేరుకొని భారాస నాయకులు, అధికారులతో మాట్లాడారు. ఫలితంపై అనుమానాలుంటే కోర్టును ఆశ్రయించాలని ఎన్నికల అధికారులు సూచించినట్లు తెలిపారు. ఎంత సేపటికీ ఆందోళన విరమించకపోవడంతో అరూరి రమేశ్‌తోపాటు పలువురు భారాస నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని రాయపర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వదిలేశారు.

## పుంజుకున్న హస్తం.. హుస్నాబాద్‌లో తొలిసారి పాగా

**ప్రభావం చూపని 'కమలం'..**
**గజ్వేల్‌లో భారాస సంబరాలు**

సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల, దుబ్బాక: 'పుర' ఫలితాల్లో ప్రతిపక్ష భారాస హవా కొనసాగించింది. మెజార్టీ స్థానాల్లో 'కారు' దూసుకెళ్లింది. అధికారంలో ఉన్న 'హస్తం' పార్టీ బలాన్ని చాటేందుకు గట్టి పోటీనిచ్చింది. కమలం పార్టీ ప్రభావం చూపలేదు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించగా.. శుక్రవారం ఆయా చోట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి విజేతలను స్పష్టం చేశారు. మూడు పట్టణాల్లో భారాస ఆధిక్యం చాటింది. కాంగ్రెస్ ఒక్క చోట అత్యధిక సీట్లతో ఖాతా తెరిచింది.

**త్రిముఖం కాస్తా ద్విముఖమైంది**

మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావించారు. ఫలితాల ప్రకారం ద్విముఖ పోటీ అయింది. మొత్తం 72 వార్డుల్లో 326 మంది పోటీ పడ్డారు. భారాస – 45.83 శాతం, కాంగ్రెస్ – 44.44, భాజపా, స్వతంత్రులు – 4.6 శాతం చొప్పున వార్డులను గెలుచుకున్నారు. వార్డుల సంఖ్యాపరంగా పోల్చితే.. ఒక్క వార్డు తేడాతో అధికార పార్టీపై గులాబీ దళం పైచేయి సాధించింది. భాజపా, స్వతంత్రులు పోటీ ఇవ్వలేకపోయారు. గత పుర ఎన్నికల్లో భారాస (అప్పటి తెరాస) నాలుగు పురాలను చేజిక్కించుకోగా ఈసారి ఒకటి కోల్పోయింది. సిద్దిపేట జిల్లాగా ఆవిర్భవించిన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ఒక మున్సిపాలిటీని ఏలనుంది.

**మంత్రి కార్యాచరణ ఫలించింది**

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గమైన హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పాగా వేసేందుకు తీసుకున్న కార్యాచరణ ఫలించింది. స్పష్టమైన మెజార్టీతో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి ఆధిక్యం లభించింది. భారాస ఇక్కడ వెనుకబడింది. భాజపా గతంలో రెండు స్థానాల్లో గెలవగా ఈసారి ఖాతా తెరవలేదు. సీపీఐ నాలుగు స్థానాల్లో నిలిచినా బోణీ చేయలేదు.

# కొత్తగూడెం తీర్పు విలక్షణం

కొత్తగూడెం సింగరేణి: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్‌కు సరిపడా సీట్లు ఏ పార్టీకి రాకపోవటంతో హంగ్ అనివార్యం కానుంది. 60 డివిజన్లు కలిగిన నగరపాలికలో సీపీఎంకు రెండు సీట్లు ఇచ్చి కాంగ్రెస్ 58 చోట్ల పోటీచేసింది. భారాస, భాజపా అన్నిస్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపాయి. తెదేపా మద్దతుదారులతో సీపీఐ జతకట్టి 56 చోట్ల పోటీచేసింది.

**దక్కని మ్యాజిక్ ఫిగర్**

కాంగ్రెస్, సీపీఐ స్నేహపూర్వక పోటీకి దిగినా రెండు పార్టీలూ ముమ్మరంగా ప్రచారం చేశాయి. ఇక్కడ కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్–22, సీపీఎం–1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, భారాస–8, భాజపా–1, స్వతంత్రులు ఆరు డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, భారాస నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరగనుంది. గత శాసనసభ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన కాంగ్రెస్, సీపీఐ.. మేయర్ ఎన్నిక సమయంలో మరోసారి కలిసి నడుస్తాయా.. లేదా విడివిడిగా ప్రయత్నిస్తాయా అనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫలితాల అనంతరం



సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విలేకరులతో మాట్లాడారు. గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి దుర్గాప్రసాద్ తమకు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. తమ పార్టీకి మద్దతుగా నిలిచిన తెదేపా శ్రేణులు, ఇతర వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బాగం హేమంతరావు, సాబీర్‌పాషా, విశ్వనాథం పాల్గొన్నారు.

**శిబిర రాజకీయాలు షురూ**

ఉభయ జిల్లాల్లోని ఏడు పురపాలికల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వచ్చింది. ఈనెల 16న ఛైర్‌పర్సన్ ఎన్నిక జరగనుంది. ఆ పార్టీ అభ్యర్థులే ఛైర్‌పర్సన్లుగా ఎన్నికవనున్నారు. ఇప్పటికే ఆయా పురపాలికలకు కేటాయించిన రిజర్వేషన్‌ను బట్టి ఛైర్‌పర్సన్ కావటానికి అర్హత కలిగిన అభ్యర్థుల వివరాలను డీసీసీ సేకరించింది. అభ్యర్థి వృత్తి, అనుభవం, రాజకీయ నేపథ్యం తదితర సమాచారాన్ని పీసీసీకి చేరవేసింది. ఈక్రమంలో ఛైర్‌పర్సన్ పీఠం కోసం అభ్యర్థులు వేరుకుంపటి పెట్టుకోకుండా శిబిర రాజకీయాలకు పార్టీ నాయకులు తెరలేశారు. అశ్వారావుపేట పురపాలికలోని కాంగ్రెస్ విజేతలను ఏపీలోని రాజోలుకు, వైరా, సత్తుపల్లి, కల్లూరు, ఇల్లెందులోని విజేతలను హైదరాబాద్‌కు తరలించారు. మధిర, ఏదులాపురంలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికంగా ఉంటున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**